RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా నిజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
నిజం మా నిజన్
18వ వసంతంలోకి

EDITOR :BOORLA VENKATESHAM KARIMNAGAR VOLUME:18 ISSUE:47 WEDNESDAY,JULY 15,2026 PAGES:12 COST: 5 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :47 బుధవారం, జూలై 15, 2026, పేజీలు -12 వెల :5/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

# హైడ్రా చీఫ్ రంగనాథ్‌కు మద్దతుగా రేవంత్ సర్కార్..!



తెలంగాణ పత్రిక: హైడ్రా చీఫ్ ఎ.వి.రంగనాథ్‌ను తొలగించాలని తెలంగాణ హైకోర్టు ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. హైడ్రా చీఫ్ రంగనాథ్‌కు మద్దతుగా ప్రభుత్వం నిలవాలని నిర్ణయించినట్లు సమాచారం. ఈ అంశంలో లీగల్ ఒపీనియన్ తీసుకోవాలని ఉన్నతాధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. దీంతో తెలంగాణ ఇంటెలిజెన్స్ చీఫ్ విజయ్ కుమార్‌ను న్యూఢిల్లీ పంపించారు. అలాగే గతంలో కోర్టు ధిక్కారణ పిటిషన్లను కూడా అధికారులు పరిశీలిస్తున్నారు. హైకోర్టు తీర్పు కాపీ అందిన తర్వాత.. సింగిల్ బెంచ్ తీర్పుపై డివిజన్ బెంచ్‌కు వెళ్లాలని యోజనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. మిగతా2లో




## ఆగస్టు 1 నుంచి మారనున్న కొత్త నిబంధనలు ఇవే..

# మీ జేబుపై ప్రత్యక్ష ప్రభావం.!

తెలంగాణ పత్రిక ప్రతినిధి: ఇప్పుడు జూలై నెల ముగియబోతోంది. ఆగస్ట్ నెల రాబోతోంది. వచ్చే నెలలో పలు అంశాలలో కీలక మార్పులు చోటు చేసుకోనున్నాయి. ముఖ్యంగా ఎల్‌పీజీ గ్యాస్, బ్యాంకింగ్, భారత రైల్వేలలో కీలక మార్పులు చోటు చేసుకోనున్నాయి. అయితే ఆగస్ట్ నెలలో ఎలాంటి నిబంధనలు అమల్లోకి రానున్నాయో ముందస్తుగా తెలుసుకోవడం చాలా ముఖ్యం..ఆగస్టు నెల ప్రారంభం కాబోతోంది. దీనితో పాటు అనేక ప్రధాన మార్పులు (ఆగస్టు 1, 2026 నాటి కొత్త నిబంధనలు) కూడా జరగబోతున్నాయి. మిగతా12లో

# బడా బాబుల జోలికి వెళ్లని హైడ్రా



తెలంగాణ పత్రిక: రాష్ట్రంలో హైడ్రాను నిషేధిస్తే పేదల ఇళ్లు సురక్షితంగా ఉంటాయని తెలంగాణ బీజేపీ చీఫ్ ఎన్. రాంచందర్ రావు అన్నారు. హైడ్రా కమిషనర్ ఎ.వి.రంగనాథ్‌ను తొలగించాలని తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. ఈ నేపథ్యంలో ఈ అంశంపై సోమవారం ఆయన స్పందించారు. ఈ తీర్పు సీఎం రేవంత్ రెడ్డికి చెంపపెట్టులాంటిదని అభివర్ణించారు. రంగనాథ్‌ను బలిపశువు చేశారని చెప్పారు. రేవంత్, మిగతా2లో

# 150 ఏళ్లలో ఎన్నడూ లేని కరవు నెలకొంది

**పసిఫిక్ మహాసముద్రంలో ఉష్ణోగ్రతలు అనూహ్యంగా పెరిగాయన్న తుమ్మల**

**దీని కారణంగా రుతుపవనాల జాడ లేకుండా పోయిందని వెల్లడి**

ప్రపంచంపై ప్రకృతి తీవ్రంగా దాడి చేస్తోందని తెలంగాణ వ్యవసాయం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆందోళన వ్యక్తం చేశారు.



# సింగరేణికి..కేసీఆర్ తీరని ద్రోహం చేశారు: కిషన్ రెడ్డి




తెలంగాణ పత్రిక: దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద బొగ్గు కంపెనీ సింగరేణి అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. సింగరేణి నుంచి కర్ణాటక, ఏపీ, మహారాష్ట్ర, ఎన్‌టీపీసీ(NTPC) కి బొగ్గు సరఫరా అవుతుందని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణికి తీవ్ర నష్ట చేకూర్చిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా సింగరేణి మెరుగుపడటం లేదని వ్యాఖ్యానించారు.కేంద్రం 49 శాతం, తెలంగాణ ప్రభుత్వం 51 శాతం వాటాతో 2లో


# హైకోర్టు సంచలన నిర్ణయం..

## హైడ్రా కమిషనర్ రంగనాథ్ తొలగింపునకు ఆదేశాలు

- -ఐజీ స్థాయి అధికారిని నియమించాలని సూచన
- -చీఫ్ సెక్రటరీకి కోర్టు స్పష్టమైన ఆదేశాలు
- -లోతుకుంబ భూవ్యవహారంపై విచారణ సందర్భంగా కోర్టు కీలక వ్యాఖ్యలు
- -63 కోర్టు ధిక్కరణ పిటిషన్లపై తీవ్ర ఆగ్రహం
- -బేషరతు క్షమాపణలు తెలిపిన రంగనాథ్




హైదరాబాద్, జూలై 27
హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ వ్యవహారశైలిపై తెలంగాణ హైకోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. వరుసగా కోర్టు ధిక్కరణ పిటిషన్లు నమోదవుతున్న నేపథ్యంలో ఆయన్ను కమిషనర్ పదవి నుంచి తొలగించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఆయన స్థానంలో ఐజీ స్థాయి అధికారిని నియమించాలని చీఫ్ సెక్రటరీకి స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. కోర్టు ఆదేశాలను అమలు చేయడంలో నిర్లక్ష్యం సహించబోమని ధర్మాసనం స్పష్టం చేసింది. 2లో



# హైకోర్టు ఆదేశాలపై స్పందించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్..

తెలంగాణ పత్రిక ప్రతినిధి: హైడ్రా కమిషనర్ రంగనాథ్ విషయంలో తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. హైడ్రా కమిషనర్ బాధ్యతల నుంచి రంగనాథ్‌ను తొలగించాలని.. ఆయన స్థానంలో అర్హులైన అధికారిని నియమించాలని సీఎస్‌కు తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే.. అయితే ఈ ఆదేశాలపై తాజాగా హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పందించారు. తాము రాజ్యాంగ స్ఫూర్తికి మిగతా2లో



# పెద్ది సుదర్శన్ రెడ్డికి తీవ్ర అస్వస్థత..

యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సుదర్శన్ రెడ్డి అరగంట పాటు ఆసుపత్రిలో గడిపిన వైద్యులు 2

# ప్రభుత్వ సేవలకు ఇక ఒకే సర్టిఫికెట్..

**తెలంగాణలో 'కుటుంబ రిజిస్టర్'**

-ప్రభుత్వ సేవల కోసం తెలంగాణలో కొత్తగా
-కుటుంబ రిజిస్టర్ సర్టిఫికెట్ మీసేవ కేంద్రాలు, ఆన్‌లైన్‌లో దరఖాస్తులు
-రేషన్ కార్డు డేటా ఆధారంగా ఈ రిజిస్టర్‌ను నిర్వహించనున్న ప్రభుత్వం

# రష్యా వ్యవసాయ భూముల పేరుతో రూ.1.10 కోట్ల సైబర్ మోసం..

ధర్మఘంట:విదేశీ పెట్టుబడుల పేరుతో ఓ ప్రైవేట్ ఉద్యోగిని సైబర్ మోసగాళ్లు బురిడీ కొట్టించారు. భారీ లాభాలు వస్తాయంటూ నమ్మించి బాధితుడి నుంచి ఏకంగా రూ. 1.10 కోట్లు కాజేశారు. రష్యాలో వ్యవసాయ భూములు కొనుగోలు చేస్తే తొలి మూడు నెలల్లోనే భారీ లాభాలు వస్తాయని నమ్మించి, దశలవారీగా బాధితుడి నుంచి నగదుమిగతా2లో



# ఎగువ రాష్ట్రాల్లో భారీ వర్షాలు..

- జూరాల ప్రాజెక్టును తాకిన కృష్ణా జలాలు
- ప్రాజెక్టులోకి 22,600 క్యూసెక్కుల వరద ప్రవాహం
- ఎగువ రాష్ట్రాల్లో భారీ వర్షాలతో నీటి విడుదల
- త్వరలో శ్రీశైలంకు చేరనున్న వరద నీరు 2
- కొల్లాపూర్ లిఫ్ట్ ద్వారా రిజర్వాయర్లకు నీటి విడుదల

# హైడ్రా చీఫ్ రంగనాథ్‌కు మద్దతుగా రేవంత్ సర్కార్..!

ఈ అంశంలో లీగల్ ఒపీనియన్ తీసుకోవాలని ఉన్నతాధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. దీంతో తెలంగాణ ఇంటెలిజెన్స్ చీఫ్ విజయ్ కుమార్‌ను న్యూఢిల్లీ పంపించారు. అలాగే గతంలో కోర్టు ధిక్కారణ పిటిషన్లను కూడా అధికారులు పరిశీలిస్తున్నారు. హైకోర్టు తీర్పు కాపీ అందిన తర్వాత.. సింగిల్ బెంచ్ తీర్పుపై డివిజన్ బెంచ్‌కు వెళ్లాలని యోజనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. లోతుకుంట భూముల కేసు విచారణ సందర్భంగా హైడ్రా కమిషనర్ ఎ.వి. రంగనాథ్‌పై సోమవారం తెలంగాణ హైకోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. హైడ్రా కమిషనర్ పదవి నుంచి రంగనాథ్‌ను తొలగించాని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించింది. సెక్రటరీ ర్యాంక్ స్థానంలో ఉన్న ఉన్నతాధికారి.. కోర్టు ఉత్తర్వులను ధిక్కరించడం ఏ మాత్రం సమంజసం కాదని తెలంగాణ హైకోర్టు ధర్మాసనం స్పష్టం చేసింది. అర్హత కలిగిన అధికారిని హైడ్రా కమిషనర్‌గా నియమించాలని ప్రభుత్వానికి హైకోర్టు సూచించింది. 63 కోర్టు ధిక్కరణ పిటిషన్లపై కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. హైడ్రా కమిషనర్‌గా రంగనాథ్ కొనసాగితే రూల్ ఆఫ్ లా తప్పుతుందని పేర్కొంది. ఇన్ని ఉల్లంఘనలకు పాల్పడుతున్న అధికారిని ఇంకా అదే పోస్టులో కొనసాగించడం సరికాదని అభిప్రాయపడింది. ఆయన్ని తొలగించడం తప్ప మరో ఆప్షన్ లేదని ఈ సందర్భంగా తెలంగాణ హైకోర్టు స్పష్టం చేసింది.

# పెద్ది సుదర్శన్ రెడ్డికి తీవ్ర అస్వస్థత..

బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి తీవ్ర అస్వస్థతకు గురై సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతుండడం తెలిసిందే. ఈ క్రమంలో పార్టీ అధినేత కేసీఆర్ ఆసుపత్రికి వెళ్లారు. దాదాపు అర్ధగంట పాటు అక్కడే ఉండి వైద్యులను అడిగి సుదర్శన్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ప్రస్తుతం సుదర్శన్ రెడ్డికి అంతర్జాతీయ స్థాయి వైద్యం అందిస్తున్నామని, అవసరమైతే విదేశీ నిపుణుల సలహాలు కూడా తీసుకుంటున్నామని కేసీఆర్ కు వైద్యులు వివరించారు. ఆయన అవయవాలన్నీ సరిగ్గా పనిచేస్తున్నాయని, మెదడు పనితీరు సాధారణ స్థితికి రావలసి ఉందని, దీనిపై స్పష్టత రావడానికి మరో 48 గంటల సమయం పడుతుందని తెలిపారు. అనంతరం పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన కేసీఆర్, ధైర్యంగా ఉండాలని ఓదార్చారు. ఎంత ఖర్చయినా సరే మెరుగైన వైద్యం అందించి పూర్తి కోలుకునేలా చూస్తామని హామీ ఇచ్చారు. వైద్యుల కృషి, దైవానుగ్రహం, ప్రజల ప్రార్థనలతో ఆయన త్వరలోనే కోలుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. "ఏం చేస్తారో ఏమో తెలీదు.. మా పెద్ది సుదర్శన్ రెడ్డిని మాత్రం కాపాడండి" అని వైద్యులకు చేతులు జోడించి విజ్ఞప్తి చేశారు.

# 150 ఏళ్లలో ఎన్నడూ లేని కరవు నెలకొంది

ప్రపంచంపై ప్రకృతి తీవ్రంగా దాడి చేస్తోందని తెలంగాణ వ్యవసాయం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆందోళన వ్యక్తం చేశారు. గత 150 సంవత్సరాలలో ఎన్నడూ చూడని తీవ్ర కరవు పరిస్థితులు కనిపిస్తున్నాయని తెలిపారు. పసిఫిక్ మహాసముద్రంలో ఉష్ణోగ్రతలు అనూహ్యంగా పెరగడం వల్ల దేశానికి రావాల్సిన నైరుతి రుతుపవనాల జాడ లేకుండా పోయిందని, దాంతో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయని తెలిపారు. దీని ప్రభావం వచ్చే మార్చి, ఏప్రిల్ నెలల వరకు ఉండే అవకాశం ఉందని, రాబోయే రోజుల్లో సరైన వర్షాలు కురవవని ఐఎండీ మరియు అంతర్జాతీయ వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారని పేర్కొన్నారు. వచ్చే నెలలో కురిసే స్వల్ప వర్షాలు కేవలం మెట్ట పంటలకు మాత్రమే ఉపయోగపడతాయని, ప్రస్తుత పరిస్థితుల్లో వరి సాగు చేయడం చాలా కష్టతరమని స్పష్టం చేశారు. నీటి లభ్యత తక్కువగా ఉన్నందున రైతులు తక్కువ సమయంలో, తక్కువ నీటితో పండే పప్పుధాన్యాలు, చిరుధాన్యాలు, నూనెగింజలు వంటి ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా, రాష్ట్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీలను మరింత సమర్థవంతంగా, పారదర్శకంగా తీర్చిదిద్ది రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. మార్కెట్ కమిటీల పనితీరును పరిశీలించేందుకు 6 ప్రత్యేక తనిఖీ బృందాలను ఏర్పాటు చేశామని, ఇవి వారం రోజుల పాటు తనిఖీలు నిర్వహిస్తాయని తెలిపారు.

# హైకోర్టు సంచలన నిర్ణయం.. హైడ్రా కమిషనర్ రంగనాథ్ తొలగింపునకు ఆదేశాలు

-మొదటిపేజీ తరువాయి: మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా లోతుకుంట పరిధిలోని సర్వే నంబర్ 1, 2లలో ఉన్న 40 ఎకరాల భూమికి సంబంధించిన వ్యవహారం విచారణకు వచ్చిన సందర్భంగా రంగనాథ్ అఫిడవిట్ దాఖలు చేశారు. ఆ భూమిలోకి హైడ్రా సిబ్బంది ప్రవేశించలేదని, ఎలాంటి కూల్చివేతలు చేపట్టలేదని అందులో పేర్కొన్నారు. వాస్తవాలను వక్రీకరించి పిటిషనర్ కోర్టును తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారని ఆరోపించారు. కోర్టులు, న్యాయవ్యవస్థపై తమకు అత్యున్నత గౌరవం ఉందని పేర్కొంటూ జరిగిన పరిణామాలకు బేషరతుగా క్షమాపణలు కోరారు. అయితే రంగనాథ్ వివరణతో సంతృప్తి చెందని ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. రంగనాథ్‌పై ఇప్పటికే దాదాపు 63 కోర్టు ధిక్కరణ పిటిషన్లు దాఖలయ్యాయని గుర్తు చేసింది. ఒకే అధికారిపై ఇన్ని కోర్టు ధిక్కరణ కేసులు ఎందుకు నమోదవుతున్నాయని ప్రశ్నించింది. కోర్టు మధ్యంతర ఉత్తర్వులను పాటించకుండా వ్యవహరించడం వల్లే ఈ పరిస్థితి వచ్చిందా అని ప్రభుత్వ న్యాయవాదిని నిలదీసింది. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే తీరును ఉపేక్షించలేమని స్పష్టం చేసింది. హైకోర్టు తాజా ఆదేశాలు హైడ్రా వ్యవహారంలో కీలక పరిణామంగా మారాయి. కమిషనర్ మార్పుతో పాటు ఐజీ స్థాయి అధికారిని నియమించాలని ఇచ్చిన ఆదేశాలపై రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందన్నది ఆసక్తికరంగా మారింది.

# హైకోర్టు ఆదేశాలపై స్పందించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్..

హైడ్రా కమిషనర్ రంగనాథ్ విషయంలో తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. హైడ్రా కమిషనర్ బాధ్యతల నుంచి రంగనాథ్‌ను తొలగించాలని.. ఆయన స్థానంలో అర్హులైన అధికారిని నియమించాలని సీఎస్‌కు తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే.. అయితే ఈ ఆదేశాలపై తాజాగా హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పందించారు. తాము రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగానే పనిచేస్తున్నామని ప్రభుత్వ ఆస్తులు కాపాడడమే తమ లక్ష్యమన్నారుచ్చిన తీర్పుపై రంగనాథ్ స్పందించారు. తాము రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగానే పనిచేస్తున్నామని, చెరువులు, ప్రభుత్వ ఆస్తులను కాపాడటమే హైడ్రా ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. హైడ్రా ఇప్పటివరకు సుమారు రూ. 1.50 లక్షల కోట్ల విలువైన ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించి, వేల ఎకరాల భూములను వెనక్కి తీసుకుని ప్రభుత్వానికి అప్పగించిందని, ఇటీవల లోతుకుంటలో భూకబ్జా యత్నాన్ని కూడా అడ్డుకుందని తెలిపారుఆక్రమణల తొలగింపుతో పాటు ఇప్పటికే 6 చెరువులను పూర్తిస్థాయిలో పునరుద్ధరించామని, మరో 20 చెరువుల పునరుద్ధరణ పనులు కొనసాగుతున్నాయని వెల్లడించారు. ల్యాండ్ మాఫియా కోర్టులను తప్పుదోవ పట్టిస్తోందని, తనపై ఉన్న కోర్టు ధిక్కార కేసులన్నీ భూకబ్జాదారులు వేసినవేనని ఆరోపిస్తూ, న్యాయవ్యవస్థపై తనకు పూర్తి నమ్మకం ఉందని.. ఆ కేసులన్నింటినీ చట్టపరంగానే ఎదుర్కొంటానని ఆయన అన్నారు.

**ప్రభుత్వం ఏం చేయబోతుంది?**

హైడ్రా కమిషనర్‌గా రంగనాథ్‌ను తొలగించాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఇప్పుడు ప్రభుత్వం ఏం చేయబోతోందనే అంశంపైనే అందరి దృష్టి నెలకొంది. హైడ్రా కమిషనర్‌గా దాదాపు రెండేళ్ల నుంచి కొనసాగుతూ వచ్చిన రంగనాథ్ విషయంలో ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోనుందనే విషయంలో సస్పెన్స్‌గా మారింది. అయితే హైకోర్టు ఆదేశాలపై ఆచితూచి స్పందించాలని ప్రభుత్వం నభావిస్తోంది. రంగనాథ్ విషయంలో వేచి చూసే ధోరణిలో ముందుకు సాగాలని యోచిస్తోంది. తీర్పునకు సంబంధించిన ఆర్డర్ కాపీ ఆధారంగా న్యాయసలహా తీసుకోవాలని డిసైడయ్యింది. ఇక ఈ విషయాన్ని ఢిల్లీలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు ఇంటలిజెన్స్ చీఫ్. దీనిపై న్యాయసలహా తీసుకోవాలని సీఎస్‌కు సీఎం రేవంత్ ఆదేశించినట్టు తెలుస్తోంది. ఇక హైడ్రాపై నమోదైన కోర్టు ధిక్కరణ కేసులపై సీఎస్ ఆరా తీస్తున్నట్టు సమాచారం. మరోవైపు ఈ కేసులో సింగిల్ బెంచ్ తీర్పుపై డివిజన్ బెంచ్‌లో అప్పీల్‌కు వెళ్లడంపై ప్రభుత్వం సమాలోచనలు జరుపుతున్నట్టు తెలుస్తోంది

# ఎగువ రాష్ట్రాల్లో భారీ వర్షాలు..

ఎగువన కురుస్తున్న భారీ వర్షాలతో కృష్ణా నదికి జలకళ వచ్చింది. మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల్లో విస్తారంగా వర్షాలు పడుతుండటంతో ఎట్టకేలకు కృష్ణా జలాలు తెలంగాణలోని జూరాల ప్రాజెక్టును తాకాయి. కర్ణాటకలోని ఆల్మట్టి, నారాయణపూర్ డ్యామ్‌లకు వరద పోటెత్తడంతో అధికారులు నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. నారాయణపూర్ ప్రాజెక్టు నుంచి 35 వేల క్యూసెక్కుల నీటిని వదులుతుండగా, జూరాలకు ఆదివారం రాత్రికి 22,600 క్యూసెక్కుల వరద వచ్చి చేరుతోంది. సోమవారం ఈ ప్రవాహం మరింత పెరిగే అవకాశం ఉంది. ప్రస్తుతం జూరాల జలాశయంలో నీటి నిల్వ 5.897 టీఎంసీలకు చేరింది. ఎగువ నుంచి ఇదే స్థాయిలో వరద కొనసాగితే, త్వరలోనే శ్రీశైలం ప్రాజెక్టుకు కూడా ప్రవాహం మొదలయ్యే అవకాశం ఉందని జలవనరుల శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. అయితే, జూరాల ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నిండిన తర్వాతే ఎత్తిపోతల పథకాలకు, కాలువలకు నీటిని అందిస్తామని ప్రాజెక్టు డీఈ నాగేశ్వర్ రావు స్పష్టం చేశారు.మరోవైపు, నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలంలోని మహాత్మాగాంధీ లిఫ్టు ఇరిగేషన్ (ఎంజీఎల్ఐ) ద్వారా సోమవారం నుంచి రిజర్వాయర్లకు నీటిని విడుదల చేస్తున్నట్లు ప్రాజెక్టు ఇన్‌చార్జి ఈఈ లోకిలాల్ తెలిపారు. సింగోటం, జొన్నలబొగుడ, గుడిపల్లి రిజర్వాయర్లను నిరంతరాయంగా నింపుతామని, ఈ నేపథ్యంలో మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని ఆయన హెచ్చరించారు. దేశవ్యాప్తంగా సుమారు 90 శాతం మేర రుతుపవనాలు విస్తరించడంతో పలు రాష్ట్రాల్లో భారీ వర్షాలు నమోదవుతున్నాయి.

## బడా బాబుల జోలికి వెళ్లని హైడ్రా

ఈ నేపథ్యంలో ఈ అంశంపై సోమవారం ఆయన స్పందించారు. ఈ తీర్పు సీఎం రేవంత్ రెడ్డికి చెంపపెట్టులాంటిదని అభివర్ణించారు. రంగనాథ్‌ను బలిపశువు చేశారని చెప్పారు. రేవంత్, ఎంఐఎం కనుసన్నల్లో హైడ్రా నడిచిందని విమర్శించారు. ఫాతిమా కాలేజీ, బడాబాబుల జోలికి హైడ్రా వెళ్లలేదని గుర్తు చేశారు. తొలి నుంచి పేదల ఇళ్లే హైడ్రా టార్గెట్ చేసిందని మండిపడ్డారు. హైడ్రాను రద్దు చేయాలని ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి సర్కార్‌ను టీబీజేపీ చీఫ్ రాంచందర్‌రావు డిమాండ్ చేశారు. లోతుకుంట భూముల కేసు విచారణ సందర్భంగా హైడ్రా కమిషనర్ ఎ.వి. రంగనాథ్‌పై సోమవారం తెలంగాణ హైకోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ఈ పదవి నుంచి రంగనాథ్‌ను తొలగించాని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించింది. సెక్రటరీ ర్యాంక్ స్థాయిలో ఉన్న ఉన్నతాధికారి.. కోర్టు ఉత్తర్వులను ధిక్కరించడం ఏ మాత్రం సమంజసం కాదని హైకోర్టు ధర్మాసనం స్పష్టం చేసింది. అర్హత కలిగిన అధికారిని హైడ్రా కమిషనర్‌గా నియమించాలని ప్రభుత్వానికి స్పష్టం చేసింది. హైడ్రా కమిషనర్‌గా రంగనాథ్ కొనసాగితే రూల్ ఆఫ్ లా తప్పుతుందని అభిప్రాయపడింది. ఇన్ని ఉల్లంఘనలకు పాల్పడుతున్న అధికారిని ఇంకా అదే పోస్టులో కొనసాగించడం సరికాదని తేల్చి చెప్పింది. ఆయన్ని తొలగించడం తప్ప మరో ఆప్షన్ లేదని తెలంగాణ హైకోర్టు పేర్కొంది. కోర్టు ఆదేశాలను ప్రతిపక్షాలు బీఆర్ఎస్, బీజేపీలు స్వాగతించాయి.

## సింగరేణికి..కేసీఆర్ తీరని ద్రోహం చేశారు

-మొదటిపేజీ తరువాయి

సింగరేణి కొనసాగుతోందని కేంద్ర మంత్రి తెలిపారు. మాజీ సీఎం కేసీఆర్.. సింగరేణికి తీరని ద్రోహం చేశారని కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సింగరేణి ఆదాయానికి గత ప్రభుత్వం గండికొట్టిందని ఆరోపించారు. రాజకీయ వేదికలకు సింగరేణిని వాడుకున్నారంటూ బీఆర్ఎస్, కేసీఆర్‌పై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

## రష్యా వ్యవసాయ భూముల పేరుతో రూ.1.10 కోట్ల సైబర్ మోసం..

రంగారెడ్డి జిల్లా: విదేశీ పెట్టుబడుల పేరుతో ఓ ప్రైవేట్ ఉద్యోగిని సైబర్ మోసగాళ్లు బురిడీ కొట్టించారు. భారీ లాభాలు వస్తాయంటూ నమ్మించి బాధితుడి నుంచి ఏకంగా రూ.1.10 కోట్లు కాజేశారు. రష్యాలో వ్యవసాయ భూములు కొనుగోలు చేస్తే తొలి మూడు నెలల్లోనే భారీ లాభాలు వస్తాయని నమ్మించి, దశలవారీగా బాధితుడి నుంచి నగదు దోచుకున్నారు. ఈ ఘటన రంగారెడ్డి జిల్లా శేర్లింగంపల్లి మండలం నల్లగండ్ల హుడా కాలనీలో చోటుచేసుకుంది. నల్లగండ్ల హుడా కాలనీకి చెందిన ఓ ప్రైవేట్ ఉద్యోగిని సైబర్ కేటుగాళ్లు లక్ష్యంగా చేసుకున్నారు. రష్యాలో వ్యవసాయ భూముల్లో పెట్టుబడి పెడితే 100 ఎకరాలకు తొలి మూడు నెలల్లోనే రూ.27 లక్షల వరకు లాభం వస్తుందని ఆశ చూపారు. భూముల యాజమాన్య హక్కులు పూర్తి పారదర్శకంగా ఉంటాయని, పెట్టుబడిదారులకు వాటాల రూపంలో హక్కులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. అంతేకాకుండా, పెట్టుబడి ప్రక్రియను ప్రత్యక్షంగా చూపించేందుకు రష్యాకు తీసుకెళ్తామని చెప్పి బాధితుడిలో నమ్మకం కల్పించారు. కేటుగాళ్ల మాటలను నమ్మిన బాధితుడు విడతల వారీగా మొత్తం రూ.1.10 కోట్లు బదిలీ చేశాడు. అనంతరం హామీ ఇచ్చిన లాభాలు రాకపోవడం, నిందితులు అందుబాటులో లేకపోవడంతో తాను మోసపోయినట్లు గుర్తించాడు. దీంతో బాధితుడు సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుల బ్యాంకు ఖాతాలు, డిజిటల్ లావాదేవీలు, కమ్యూనికేషన్ వివరాల ఆధారంగా దర్యాప్తు చేపట్టారు. ఈ సందర్భంగా ప్రజలకు పోలీసులు హెచ్చరిక జారీ చేశారు. స్టాక్ మార్కెట్, విదేశీ పెట్టుబడులు, వ్యవసాయ భూములు, క్రిప్టో, షేర్లు లేదా ఇతర పెట్టుబడుల పేరుతో అధిక లాభాలు వస్తాయని చెప్పే అపరిచిత వ్యక్తులు లేదా సంస్థలను గుడ్డిగా నమ్మవద్దని సూచించారు. పెట్టుబడులు పెట్టే ముందు సంబంధిత సంస్థల విశ్వసనీయతను అధికారికంగా ధ్రువీకరించుకోవాలని, అనుమానాస్పద ఆఫర్లు ఎదురైతే వెంటనే సైబర్ క్రైమ్ పోలీసులకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

## ప్రభుత్వ సేవలకు ఇక ఒకే సర్టిఫికెట్..

ప్రభుత్వ పథకాలు, సేవలు పొందడంలో పౌరులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించేందుకు తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా 'కుటుంబ రిజిస్టర్ సర్టిఫికెట్' విధానాన్ని ప్రవేశపెట్టనుంది. దీనివల్ల ప్రభుత్వ సేవలకు అవసరమైన కుటుంబ సభ్యుల వివరాల కోసం వేర్వేరు ధ్రువపత్రాలను సమర్పించాల్సిన అవసరం తప్పుతుంది. ఈ నూతన విధానం ప్రకారం, ప్రస్తుతం ఉన్న ఆహార భద్రత కార్డు (రేషన్ కార్డు) డేటాబేస్‌తో అనుసంధానం చేస్తూ ఎలక్ట్రానిక్ ఫ్యామిలీ రిజిస్టర్‌ను నిర్వహిస్తారు. రేషన్ కార్డు సంఖ్యనే కుటుంబ రిజిస్టర్ గుర్తింపు సంఖ్యగా పరిగణిస్తారు. ఇందులో కుటుంబ పెద్ద పేరు, సభ్యుల వివరాలు, వయసు, చిరునామా వంటి అంశాలు నమోదై ఉంటాయి. పౌరులు మీ-సేవ కేంద్రాలు, ఆన్‌లైన్ పోర్టల్ లేదా మొబైల్ యాప్ ద్వారా ఈ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. కుటుంబంలోని వయోజన సభ్యులలో ఎవరైనా ఈ దరఖాస్తును సమర్పించవచ్చు. దరఖాస్తుదారుడి వివరాలను రేషన్ కార్డు డేటాతో తహసీల్దార్ పరిశీలించిన అనంతరం, రెండు రోజుల్లో డిజిటల్ సంతకంతో కూడిన ధ్రువపత్రాన్ని జారీ చేస్తారు. అయితే, ఈ సర్టిఫికెట్ కేవలం కుటుంబ సభ్యుల వివరాలు ధ్రువీకరణకు మాత్రమేనని, దీని ద్వారా ఆస్తి హక్కులు, చట్టపరమైన వారసత్వం లేదా ప్రభుత్వ పథకాలకు నేరుగా అర్హత లభించదని అధికారులు స్పష్టం చేశారు.

# డి.ఏ.పీ. ఎరువుల బ్లాక్ మార్కెట్‌పై కఠిన చర్యలు తీసుకోవాలి

**-బీజేపీ నియోజకవర్గ ఇంచార్జి డా.బోగ శ్రావణి.**

జగిత్యాల పట్టణం జూలై 27 (తెలంగాణ పత్రిక)







డి.ఏ.పీ. ఎరువుల అక్రమ విక్రయాలపై కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసిన బీజేపీ నాయకురాలు డా. బోగ శ్రావణి. జగిత్యాల జిల్లాలో రైతులకు ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు డి.ఏ.పీ ఎరువులు విక్రయిస్తున్న డీలర్లపై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ బీజేపీ నాయకురాలు శ్రావణి జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా బోగ శ్రావణి మాట్లాడుతూ డి.ఏ.పీ ఎరువుల ఎమ్మార్పీ ధర 1,350 మాత్రమే ఉన్నప్పటికీ, కొంతమంది డీలర్లు ఒక్కో బస్తాను 1,950 వరకు విక్రయిస్తూ రైతుల నుండి అదనంగా 600 వసూలు చేస్తున్నారని తెలిపారు. వ్యవసాయ సీజన్‌లో ఎరువులపై రైతులకు ఉన్న అత్యవసర అవసరాన్ని ఆసరాగా చేసుకుని కొంతమంది వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టించి బ్లాక్ మార్కెట్‌కు పాల్పడటం అత్యంత దురదృష్టకరమని అన్నారు. అధిక ధరలకు ఎరువులు కొనుగోలు చేయాల్సిన పరిస్థితి కారణంగా రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం నిర్ణయించిన ఎమ్మార్పీ ధరలకే ఎరువులు రైతులకు అందేలా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు డి.ఏ.పీ. ఎరువులు విక్రయిస్తున్న డీలర్లు, షాపు యజమానులపై సమగ్ర విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. రైతుల ప్రయోజనాలను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని, రైతులకు న్యాయం జరిగే వరకు బీజేపీ వారి పక్షాన నిలుస్తుందని బోగ శ్రావణి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు బద్దం తిరుపతి రెడ్డి,జిల్లా కార్యదర్శిలు ముత్యం రెడ్డి,పాత రమేష్,జిల్లా మహిళ మోర్చా అధ్యక్షురాలు దూరిశెట్టి మమత,జిల్లా యువ మోర్చా అధ్యక్షులు ఇట్టేడి రాజు,ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు నారపక అశోక్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల శ్రీనివాస్, జ్ఞానేశ్వర్,జిల్లా,మండల పదాధికారులు, ముఖ్యనాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విలేకరులపై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన మండల ప్రెస్ క్లబ్ (జేఏసీ) సభ్యులు

రాయికల్ మండల జూలై 27(తెలంగాణ పత్రిక):




జగిత్యాల జిల్లా రాయికల్ మండల వ్యాప్తంగా విలేకరులుగా చెప్పుకుంటు ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న నకిలీ విలేకరులపై తగు చర్యలు కోరుతు మండల ప్రెస్ క్లబ్ ఔజేఏసీరిఆధ్వర్యంలో ఏఎస్ఐ సైఫోద్దీన్ కు ఫిర్యాదు చేశారు . ఈ సందర్భంగా అధ్యక్షులు,చింతకుంట సాయి కుమార్ ,ప్రధాన కార్యదర్శి సింగిడి శంకరయ్య ,కోశాధికారి కడకుంట్ల జగదీశ్వర్ లు మాట్లాడుతు ఇటీవల కొందరు వ్యక్తులు ఎలాంటి జర్నలిస్ట్ యూనియన్ ల సభ్యత్వం మరియు,మా ప్రెస్ క్లబ్ ఔజేఏసీరి లో సభ్యత్వం లేకుండా వాహనాలకు ప్రెస్ స్టికర్ లు వేసుకుని కనీస విద్యార్హత ,అవగాహన లేకుండా విలేకరులం అని చెప్పుకుంటూ చలామణి అవుతూ ప్రజలకు తప్పుదోవ పట్టించి పలు గ్రామాలలో అసాంఘిక చర్యలకు దిగుతు ఇష్టా రాజ్యంగా అనేక వాహనాలు ఆపుతూ ప్రెస్ పేరా బెదిరింపులకు దిగడమే కాకుండా పబ్లిక్ న్యూసెన్స్ చేస్తున్నారని ,సివిల్ తగాదాలలో కలగ చేసుకుంటున్నారని మరియు అధికారులను పలుమార్లు బెదిరించడమే కాకుండా అక్రమ వసూళ్లకు దిగుతూ చిల్లర వ్యవహారాలలో కలగచేసుకుంటూ వాస్తవికంగా విలేకరులన అయిన విలేకరుల విలువలను నాశనం చేస్తు మా మనుగడకు ప్రమాదంగా మారుతున్నారని . దాంతో పాటు ఇతర ప్రాంతాలనుండి వచ్చి వారు ఇదే రీతిన విలేఖరులుగా వ్యవహరిస్తున్నారని మా అస్తిత్వానికి ఇబ్బందిగా మారిన నకిలీ విలేకరుల గుర్తించి తగు చర్యలు విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ లు నాగమల్ల శ్రీకర్,ఎండి ముజఫర్ మాజీ అధ్యక్షులు వాసరి రవి గౌరవ అధ్యక్షులు సయ్యద్ రసూల్ ఉపాధ్యక్షులు సింగని శ్యామ్ ,యాచమనేని కిరణ్ రావు, జేఏసీ సభ్యులు వాసం లింబాద్రి ,గంగాధరి సురేష్ , ఇమ్మడి విజయ్ కుమార్ ఎద్దండి జితెందర్, అనుపురం లింబాద్రి గౌడ్ ,గన్నవరం గంగాధర్ ,కోమటి రెడ్డి కిష్టారెడ్డి ,చెలిమెల మల్లేశం ,ఇర్ఫాన్ ,కొండ కళ్యాణ్,తదితరులు పాల్గొన్నారు.

# బోర్నపల్లి వంతెన నిధులు ఏమయ్యాయి

**-సీనియర్ నాయకులు జీవన్ రెడ్డిని ప్రశ్నించిన ఎమ్మెల్యే సంజయ్.**

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూలై 27



విలేఖరుల సమావేశంలో ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ నేను మంత్రి లక్ష్మణ్ కుమార్ ని కలిసి బోర్నపల్లి జగన్నాథ్ పూర్ బ్రిడ్జి నిర్మాణం విషయంలో వినతిపత్రాన్ని అందజేయడం పట్ల జీవన్ రెడ్డి వాక్యాలు ఆశ్చర్యం కలిగిస్తున్నాయని అన్నారు.కేంద్ర మంత్రి జువెల్ ఓరం రాయికల్ లో జగన్నాథ్ పూర్ బ్రిడ్జి మంజూరు చేస్తానని హామీ ఇచ్చారని ,వారిని ఎంపీ అరవింద్ తో ఢిల్లీలో కలిసి వినతిపత్రాన్ని ఇచ్చామని గుర్తు చేశారు.ఎస్టీ వెల్ఫేర్ శాఖ వారి వద్ద ఉండడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి కోరగా నా సూచన మేరకు జగన్నాథ్ పూర్ బ్రిడ్జి ప్రతిపాదనలు పంపించారన్నారు.లక్ష్మణ్ కుమార్ మంత్రి అయ్యాక బోర్నపల్లి జగన్నాధపూర్ బ్రిడ్జి ఏర్పాటుకు కృషి చేశారని,తొలి సంతకం చేశారని,టెండర్ వేసిన కాంట్రాక్టర్లు పని చేయకపోవడం వల్ల మరల టెండర్ ప్రక్రియ చేపట్టాలని ,కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ,త్వరిత గతిన పనులు పూర్తి కి కృషి చేయాలని వినతిపత్రాన్ని ఇచ్చామని అన్నారు.2012వ సంవత్సరంలో సీనియర్ నాయకులు మాజీ మంత్రి బోర్నపల్లి బ్రిడ్జికి కోటి రూపాయలు మంజూరు అయ్యాయని,అధికారులతో వెళ్లి అక్కడ ప్రజలకుచెప్పారని గుర్తు చేశారు.కోటి రూపాయల నిధులు ఏమయ్యాయి అని ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారని అన్నారు.ఎంపీ అరవింద్,జీవన్ రెడ్డి గతంలో కలిసి పని చేసినట్టుగానే ఇప్పుడు మళ్లీ కలిసి పని చేస్తున్నారా అని ప్రజల్లో ఆశ్చర్యం కలుగుతుంది అన్నారు.రాయికల్ ప్రెస్ మీట్ లో తెలిసిన కాంట్రాక్టర్ ను తీసుకువచ్చి పని చేయొచ్చు కదా అని అన్నారని, గతంలో గణేష్ నవరాత్రుల సమయంలో జగిత్యాల పట్టణం లో నాకు తెలిసిన కాంట్రాక్టర్ పనులు చేస్తే అభివృద్ధికి అడ్డం పడ్డారు. సీనియర్ నాయకులు గతంలో రోడ్డు భవనాల శాఖ మంత్రిగా ఉండి బోర్నపల్లి జగన్నాథ్ పూర్ బ్రిడ్జి,ఇటిక్యాల రామారావు పల్లి,రామాజీపేట, కోనాపూర్,మైతాపూర్ బ్రిడ్జిలు ఎందుకు పూర్తి చేయలేదు చెప్పాలని అన్నారు.గత 25 ఏళ్లు టిఆర్ఎస్ పార్టీని కేసీఆర్ ను వారి కుటుంబాన్ని అన్ని రకాలుగా విమర్శించి , నేడు రహస్య ఒప్పందంలో భాగంగా ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారు.జీవన్ రెడ్డి మాటలకు ప్రజలు ఆశ్చర్య పోతున్నారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నందయ్య,మున్సిపల్ చైర్ పర్సన్ వాణి శ్రీనివాస్,ఆత్మ చైర్మన్ కాటిపల్లి గంగారెడ్డి,ఏఎంసి చైర్మన్ గడ్డం నారాయణరెడ్డి,బండ శంకర్,గిరి నాగభూషణం,గోలి శ్రీనివాస్,కో ఆప్షన్ సభ్యులు గట్టు సతీష్,రేపల్లె హరి కృష్ణ ,కుసరి అనిల్,కౌన్సిలర్ క్యాదసు నవీన్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంకుడు గుంతల నిర్మాణంకు ముగ్గులు పోయించిన సర్పంచ్ పగడాల



దమ్మపేట, తెలంగాణ పత్రిక, జూలై 27



దమ్మపేట గ్రామ పంచాయతీ పరిధిలో 200 ఇంకుడు గుంతల నిర్మాణం లక్ష్యంగా పెట్టుకున్న సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు సోమవారం 13వ వార్డు సభ్యులు చాట్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మల్లారం కాలనీలో ఇంకుడు గుంతల నిర్మాణాలకు సిబ్బంది ఫీల్డ్ అసిస్టెంట్ తో ముగ్గు పోయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నీటిని అవసరమైన వరకు వాడి, వృథా చేయకుండా, వాడిన నీరుని, వర్షపు నీరుని వ్యర్థంగా పోకుండా భూమిలోకి ఇంకేలా ఇంకుడు గుంతను ఏర్పాటు చేసి భూగర్భ జల మట్టాన్ని ప్రతీ ఒక్కరూ పెంచడానికి కృషి చేయాలి అన్నారు. తద్వారా పర్యావరణం, భవిష్యత్ తరాలను సంరక్షించిన వాళ్ళు అవుతాం అన్నారు. నీటి సంరక్షణ కోసం సాధారణ ఇళ్ల వద్ద ఇంకుడు గుంత నిర్మాణం చేసుకునేవారికి రూ. 6,000 వరకు అంచనా వ్యయం కింద ప్రభుత్వం చెల్లిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో పానుగంటి లక్ష్మణ్ గౌడ్, చిన్నశెట్టి ముక్తేశ్వరరావు, గొల్లపల్లి వెంకటేష్, పగడాల గోపి తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ సీనియర్ నేత ప్రసాద్ బాబు రాజు మృతి పార్టీకి తీరని లోటు ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు



వాజేడు జూలై 27, తెలంగాణ పత్రిక

ప్రతినిధి కీసరి ప్రసాద్. ములుగు జిల్లా వాజేడు మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దంతులూరి విశ్వనాథ ప్రసాద్ బాబు రాజు (ప్రసాద్ బాబు) ఆకస్మిక మరణం పట్ల భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. సోమవారం వాజేడులో ప్రసాద్ బాబు రాజు పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే, అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రసాద్ బాబు రాజు మరణం కాంగ్రెస్ పార్టీకి, ముఖ్యంగా వాజేడు మండల కాంగ్రెస్ కుటుంబానికి తీరని లోటని అన్నారు. పార్టీ అభివృద్ధి, ప్రజాసేవ కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ప్రజలతో సన్నిహితంగా మెలుగుతూ పార్టీ బలోపేతానికి విశేష కృషి చేశారని గుర్తు చేసుకున్నారు. ప్రసాద్ బాబు రాజు సేవలను స్మరించుకుంటూ ఆయనకు ఘనంగా నివాళులర్పించిన ఎమ్మెల్యే, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యాన్ని దేవుడు ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రసాద్ బాబు రాజుకు ఘనంగా నివాళులర్పించారు.

## ఆత్మకూరులో విత్తన మేళా.. ఆరుతడి పంటల సాగుపై అవగాహన




ఆత్మకూరు, జూలై 27 (తెలంగాణ పత్రిక):

ఆత్మకూరు రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సోమవారం విత్తన మేళా నిర్వహించి రైతులకు నాణ్యమైన విత్తనాల ఎంపిక, శాస్త్రీయ సాగు విధానాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమానికి పర్కల్ ఏడీఏ అవినాష్ వర్మ, మండల వ్యవసాయ అధికారి (ఎంఏఓ), వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ)తో పాటు పలువురు రైతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏడీఏ అవినాష్ వర్మ మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావంతో రానున్న రోజుల్లో నీటి లభ్యతపై ప్రభావం పడే అవకాశం ఉన్నందున వరి పంటకు బదులుగా తక్కువ నీటితో సాగు చేయగల ఆరుతడి పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు. ఆరుతడి పంటల సాగుకు రైతులతో ప్రతిజ్ఞ చేయించారు. అలాగే, ధృవీకరించిన నాణ్యమైన విత్తనాలను మాత్రమే కొనుగోలు చేసి, వ్యవసాయ శాఖ సూచించిన శాస్త్రీయ సాగు పద్ధతులను అనుసరిస్తే మెరుగైన దిగుబడులు సాధించవచ్చని అధికారులు తెలిపారు. విత్తన మేళాను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## కొదురుపాకలో మహిళ మెడలో బంగారు గొలుసు లాక్కొనే యత్నం.. కేసు నమోదు

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 27, తెలంగాణ పత్రిక



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని కొదురుపాక గ్రామంలో మహిళ మెడలోని బంగారు గొలుసు లాక్కొనేందుకు గుర్తు తెలియని వ్యక్తి ప్రయత్నించిన ఘటన కలకలం రేపింది.ఫిర్యాదుదారు కొండం విజయ తెలిపిన వివరాల ప్రకారం.. ఆదివారం రోజున మధ్యాహ్నం కొదురుపాక గ్రామంలోని తన కిరాణా దుకాణంలో ఒంటరిగా ఉండగా, హెల్మెట్ ధరించిన ఓ వ్యక్తి మోటార్ సైకిల్‌పై వచ్చి ముందుగా సిగరెట్ కొనుగోలు చేసి వెళ్లాడు. కొద్దిసేపటి తర్వాత మళ్లీ వచ్చి ఆమె మెడలో ఉన్న బంగారు గొలుసును లాక్కొనేందుకు ప్రయత్నించాడు. అయితే బాధితురాలు గట్టిగా కేకలు వేయడంతో నిందితుడు ఏమీ దోచుకోకుండా అక్కడి నుంచి పరారయ్యాడు.బాధితురాలి ఫిర్యాదు మేరకు బోయినపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ సందర్భంగా వేములవాడ రూరల్ సీఐ ఎం. శ్రీనివాస్ సంఘటనా స్థలాన్ని సందర్శించి ఘటనపై పరిశీలన నిర్వహించారు. బాధితురాలు, స్థానికులను విచారించి వివరాలు సేకరించారు.నిందితుడిని త్వరితగతిన గుర్తించి పట్టుకునేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

# రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన విజ్డం విద్యార్థులు



రాయికల్ మండల జులై 27( తెలంగాణ పత్రిక):

తెలంగాణ రాష్ట్ర నేషనల్ జావేలిన్ డే సెలబ్రేషన్స్ మరియు మొదటి తెలంగాణ కిడ్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ లో భాగంగా జగిత్యాల జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వివేకానంద మినీ స్టేడియం జిల్లా కేంద్రంలో నిర్వహించిన అథ్లెటిక్స్ పోటీలలో రాయికల్ మండలం కేంద్రంలోని విస్డం హైస్కూల్ కు చెందిన క్రీడాకారులు యూ/6 విభాగంలో పెద్దిరెడ్డి ఆరుష్ 60 మీ రన్నింగ్ గోల్డ్ మెడల్, స్టాండింగ్ లాంగ్ జంప్ లో సిల్వర్,150 మీ పరుగులో బ్రాంజ్ మెడల్,చొప్పరి రిహాన్ 60 మీ రన్నింగ్ లో సిల్వర్ మెడల్, మరియు యూ/8 విభాగం స్టాండింగ్ లాంగ్ జంప్ లో సింగినేని దేవాన్ష్ సిల్వర్ మెడల్,200 మీ రన్నింగ్ లో మ్యానం సాయిచరణ్ బ్రాంజ్ మెడల్, యూ/10 విభాగంలో తురగ స్వాద్వి స్టాండింగ్ లాంగ్ జంప్ లో గోల్డ్ మెడల్, 300 మీ రన్నింగ్ లో సిల్వర్ మెడల్, యూ/12 విభాగంలో కోమటిరెడ్డి నివేదిత 400 మీ రన్నింగ్ లో బ్రాంజ్ మెడల్ సాధించారు.గోల్డ్ మెడల్ సాధించిన తురగ స్వాద్వి, పెద్దిరెడ్డి ఆరుష్ లు ఆగష్టు 7 వ తేదీన జె. ఎన్ స్టేడియం హన్మకొండ లో జరగబోయే రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యారని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి ఏలేటి ముత్తయ్య రెడ్డి తెలిపారు.ఇంతటి ఘన విజయాలు నమోదు చేసిన విద్యార్థులను విస్డం హై స్కూల్ కరస్పాండెంట్ ఎద్దండి ముత్యంపు రాజు రెడ్డి మెడల్స్ తో అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ నివేదిత రెడ్డి, పీఈటీలు రవిష్ రెడ్డి, సునీత తదితరులు పాల్గొన్నారు.

# అందరికా... కొందరికా అమృత్ 2.0

-అసంపూర్తిగా పైప్‌లైన్ పనులు
-నీటి లీకేజీలతో బురదమయమైన గల్లీలు



జగిత్యాల జులై 27 తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి



జగిత్యాల పట్టణంలోని తారకరామ నగర్ 10, 11 వార్డుల్లో అమృత్ 2.0 పథకం అమలుపై స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలోని ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీటిని అందించాలనే లక్ష్యంతో ప్రారంభించిన ఈ పథకం కింద గత ఏడాది నుంచి పైప్‌లైన్ పనులు కొనసాగుతున్నప్పటికీ, కొన్ని ప్రాంతాల్లో మాత్రమే పనులు పూర్తి చేసి, మిగిలిన ప్రాంతాలను విస్మరించారని స్థానికులు ఆరోపిస్తున్నారు. కొన్ని గల్లీల్లో పైప్‌లైన్‌లు వేసినప్పటికీ, మరికొన్ని ప్రాంతాల్లో ఇప్పటికీ పనులు ప్రారంభం కాకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పైప్‌లైన్‌లు వేసిన చోట్ల కూడా నీటి లీకేజీల కారణంగా విలువైన తాగునీరు వృథా అవుతుండగా, వీధులన్నీ బురదమయంగా మారి రాకపోకలకు అంతరాయం ఏర్పడుతోంది. ఈ సమస్యపై పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అమృత్ 2.0 పథకం అందరికీ సమానంగా అమలు చేయాలని, మిగిలిన ప్రాంతాల్లో వెంటనే పైప్‌లైన్ పనులు పూర్తి చేసి, లీకేజీలను నివారించి ప్రతి ఇంటికి తాగునీరు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# ప్రపంచ ఆదివాసి దినోత్సవం ఆగస్టు 9న విజయవంతం చేయాలి

-ఆదివాసి నాయకుడు పాయం నరసింహారావు

ఆళ్లపల్లి జూలై 27 (తెలంగాణ పత్రిక)



మండల కేంద్రంలో సోమవారం ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆదివాసీ నాయకుడు పాయం నరసింహారావు మాట్లాడుతూ ఆగష్టు 9న ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఆళ్ళపల్లిలో ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఆదివాసీ నాయకులు, యువకులు, మహిళలు, దొరలు, పటేళ్లు, ప్రజానీకం అందరూ ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయాలు, హక్కులను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు. ప్రస్తుతం 1/70 పేసా చట్టం, అటవీ హక్కుల చట్టాలు నిర్వీర్యమవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ చట్టాల పరిరక్షణ కోసం, ఆదివాసీల హక్కుల కోసం అందరూ ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ సమావేశంలో ఏ.ఇ.డబ్ల్యూ.సి నాయకులు జోగా రాంబాబు, కొమరం వెంకటేశ్వర్లు, కొమరం వెంకట కృష్ణ, కొమరం సతీష్, కల్తీ జోగయ్య, కల్తీ పాపయ్య, గోగ్గల బాబురావు, ఈసం సారయ్య, ఊకె నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# భీమేశ్వర స్వామి ఆలయంలో మూడు రోజుల పాటు వరుణయాగం

-లోకకళ్యాణార్థం ప్రత్యేక పూజలు

వేములవాడ, తెలంగాణ పత్రిక, జూలై, 27.







రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో లోకకళ్యాణార్థం, సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురవాలని ఆకాంక్షిస్తూ మూడు రోజుల పాటు వరుణయాగాన్ని వైభవంగా నిర్వహించనున్నారు.ఈ సందర్భంగా శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీ స్వామివారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం (అభిషేకం) ఏకాంతంగా నిర్వహించబడనుంది. అలాగే శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో ఈ నెల 30వ తేదీ గురువారం నుండి ఆగస్టు 1వ తేదీ శనివారం వరకు సత్వర సద్యఃసువృష్టి (సకాల వర్షప్రాప్తి) కోసం ఋశ్యశృంగ ప్రతిష్ఠ, వరుణ యాగం, వరుణ పర్జన్య జపానుష్ఠానాలు, హవనాలు, శ్రీ భీమేశ్వర స్వామివారికి సంతత ధారాభిషేకం నిర్వహించనున్నారు.జూలై 30వ తేదీ గురువారం ఉదయం నుంచి స్వస్తి పుణ్యాహవాచనం, ఋత్విగ్వరణం, ఋశ్యశృంగ ప్రతిష్ఠ, వరుణ జపాలు, శ్రీ స్వామివారికి సంతత ధారాభిషేకం, వరుణయాగ హోమం, జపానుష్ఠానాలు నిర్వహించబడతాయి. అదేవిధంగా దేవస్థానం పరివార, అనుబంధ ఆలయాలలో మూడు రోజుల పాటు ప్రత్యేక పూజలు, విరాట పర్వ పారాయణాలు, ప్రవచన కార్యక్రమాలు నిర్వహించనున్నారు.వరుణయాగ ఏర్పాట్లను దేవస్థానం కార్యనిర్వాహణాధికారి (ఈవో) ఎల్. రమాదేవి శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో పరిశీలించారు. ఆమె వెంట ఏఈ శ్రీ రాజేష్ , ఏఈ శ్రీ రామకృష్ణారావు, ఆలయ పర్యవేక్షకులు శ్రీ నరేందర్ గారు.ఆలయ ఇన్‌చార్జ్ స్థానాచార్యులు శ్రీ నమిలికొండ ఉమేష్ గారు, ఆలయ అర్చకులు, వేద పండితులు, ఉద్యోగులు పాల్గొన్నారు

# పాత యూనిఫాంతోనే పాఠశాలకు వెళ్ళాలా

- కొత్త యూనిఫామ్ లు ఇవ్వక.. పాత యూనిఫామ్ లతోనె బడికి...
- పాఠశాలు ప్రారంభమై 40 రోజులు కావస్తున్న ఇంతవరకు విద్యార్థులకి కొత్త యూనిఫాంలు ఇవ్వకపోవడం చాలా బాధాకరం!
- ప్రభుత్వం పై మండిపడ్డ బిఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం నేతలు.

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జులై 27 (తెలంగాణ పత్రిక):



పాఠశాలలు ప్రారంభమై దాదాపుగా 40 రోజులు కావస్తున్నా... ఇంతవరకు ప్రభుత్వ పాఠశాలలో యూనిఫామ్ ఇవ్వకపోవడం చాలా బాధాకరమని బిఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం నేతలు ప్రభుత్వం పై మండిపడ్డారు. సిద్దిపేట జిల్లాలో 980 పాఠశాలల్లో 73 వేల మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని, విద్యార్థులు పాత యూనిఫామ్ డ్రెస్సులతోనే ప్రతి రోజు పాఠశాలకు వెళ్ళడం చాలా ఇబ్బంది అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్త తరగతి అయిన పాత యూనిఫామ్ వేసుకొనే వస్తున్నామని... ఇప్పటికైనా ప్రభుత్వం చొరవ చూపి ప్రతి విద్యార్థికి రెండు జతల యూనిఫాంలు వెంటనే ఇవ్వాలని బిఆర్ఎస్వి పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థుల పక్షాన బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపడతామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి నాయకులు రెడ్డి యాదగిరి, కంకటి నవీన్ గౌడ్ , కోడూరి శ్రీనివాస్, కుర్మ నరేష్, గొల్లపల్లి రాజశేఖర్ రెడ్డి, కమల్ యాదవ్, వాటు చింటు , చెట్టుపల్లి భానుచందర్, అప్పాల శేఖర్, గుర్రం సతీష్ రెడ్డి, శిబ్బుల సందీప్, గుండెల్లి నాగరాజు, ఇమ్రాన్ సాయి గౌడ్, అరవింద్, సాయి కిరణ్, రాజశేఖర్ రెడ్డి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరుతడి పంటలు మాత్రమే పండించాలి

- రైతులకు సూచించిన జిల్లా కలెక్టర్ కే.హైమావతి

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జులై 27 (తెలంగాణ పత్రిక):





వర్షబావ పరిస్థితులను ఎదుర్కొనేందుకు ఆరుతది పంటలు మాత్రమే పండించాలని జిల్లా కలెక్టర్ కే.హైమావతి రైతులకు సూచించారు. సోమవారం సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి గ్రామంలో గల రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో విత్తనమేళా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ విత్తన మేళాను ప్రారంభించి రైతులకు ఆరుతడి పంటల విత్తనాలను అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ సంవత్సరం ఎల్ నినో ప్రభావంతో వర్షాలు సరిగా కురియడం లేదని, జిల్లాలో సాధారణంగా 256 మిల్లి మీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా కేవలం జిల్లాలో 176 మిమీ వర్షపాతం మాత్రమే పడిందని అన్నారు. జిల్లాలో అన్ని మండలాలలో లోటు వర్షపాతం ఉందని హుస్నాబాద్, వర్గల్, ములుగు మండలాల్లో తీవ్ర వర్ష భావం ఉందని అన్నారు. నారువేసే సమయానికే ఇలా ఉంటే వరి కోత సమయం వరకు వరికి నీళ్లు ఎలా అందుతుందని అన్నారు. అందుకే ప్రభుత్వం ఆరుతడి పంటలు పండించుకునే విధంగా రైతులను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తుందని తెలిపారు. వరి పండిస్తే ఒక ఎకరాకి ఒక రోజుకు 25 వేల లీటర్ల నీరు అవసరమని అదే నీటితో ఆరు నుండి ఎనిమిది ఎకరాల్లో మెట్ట పంటలను పండించవచ్చని అన్నారు. ఆరుతడి పంటలు పండిస్తే ఆదాయం రావడంతో పాటు నీటివినియోగం తగ్గుద్దనీ, ఈనెల 31 వరకు మొక్కజొన్న, పెసలు, మినుములు, అలసందలు, వేరుశనగ మొదలగు పంటలను వేసుకోవచ్చని, వర్షాభావ పరిస్థితుల్లో పండే రాగులు, కందులు, పొద్దుతిరుగుడు, మిల్లెట్స్, కొర్రలు, అరికెలు, ఆముదం తదితర పంటలను ఆగస్టు 30 వరకు విత్తుకోవచ్చని అన్నారు. రైతులు భూములను ఖాళీగా వదలకుండా ఖచ్చితంగా ఆరుతడి పంటలు వేయాలని సూచించారు. ఆయిల్ ఫామ్ వేసుకుంటే డ్రిప్, అంతరపంటలకు సబ్జిడీ లభిస్తుందని తెలిపారు. జిల్లాలో కూరగాయలు, ఆకుకూరలకు మంచి మార్కెటింగ్ ఉందని వాటిని పండించాలన్నారు. విబి జి రాంజీ, తెలంగాణ జలసిరి పథకాల ద్వారా వర్షపు నీటిని ఒడిసికట్టి భూగర్భ జలాలు పెంచుకునేలా ఫామ్ పాండ్స్ నిర్మించుకోవాలనీ తద్వారా భూగర్భ జలాల పెంపుతో పాటు చేపల పెంపకం మరియు కూరగాయలు ఇతర పంటలు వేసుకోవడానికి ఉపయోగపడతాయని తెలిపారు. బోర్ వెల్స్ రీఛార్జ్ స్ట్రక్చర్స్ నిర్మించి నీరు వృధా కాకుండా భూమిలోకి ఇంకెలా చూడాలని అన్నారు. ప్రభుత్వ కార్యాలయాల రూప్ టాప్ నుండి వచ్చే నీరు వృధా కాకుండా ఇంకుడు గుంతలను నిర్మించుకోవాలని, అలాగే ప్రతి ఇంటికి ఇంకుడు గుంతలు ఏర్పాటుచేసుకోవాలన్నారు. గత రబీ సీజన్లో రికార్డు స్థాయిలో 5 లక్ష 25 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం పండిందని ధాన్యానికి రెండు సంవత్సరాల వరకు ఇబ్బంది లేదు అని తెలిపారు. ఎలాంటి పంటలు పండించిన రైతులు పండించిన పంటలకు ప్రభుత్వం మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తుందని తెలిపారు. శాస్త్రవేత్తల సలహాలు తీసుకొని మీ అనుభవాలను ఉపయోగించుకొని లాభదాయక పంటలు పండించుకోవాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి మల్లయ్య, జిల్లా ఉద్యానవనాధికారి సువర్ణ, ఆత్మ కమిటీ చైర్మన్ పూజల గోపికృష్ణ, వ్యవసాయ అధికారి, స్థానిక సర్పంచ్ చింతల శ్రీనివాస్, వివిధ శాఖల మండల, గ్రామస్థాయి అధికారులు, వ్యవసాయశాఖ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులకు న్యాయం చేయాలి.. ఇందిరమ్మ ఇళ్ల రీ-వెరిఫికేషన్‌కు వినతి

తానూర్:27జూలై(తెలంగాణ పత్రిక)



మండలంలోని ఝరి-(బి )గ్రామంలో రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్స్‌లో సాంకేతిక లోపాల కారణంగా అర్హులైన లబ్ధిదారులు నష్టపోయారని, వెంటనే రీ-వెరిఫికేషన్ చేపట్టాలని కోరుతూ ఇందిరమ్మ కమిటీ సభ్యుడు గైక్వాడ్ సాయినాథ్ సోమవారం కలెక్టరేట్‌లో ఇందిరమ్మ ఇళ్ల ప్రాజెక్ట్ డైరెక్టర్ పీడీ శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సాయినాథ్ మాట్లాడుతూ గతంలో స్పెషల్ ఆఫీసర్ రాజశేఖర్ వెరిఫికేషన్ ప్రక్రియలు కొన్ని సాంకేతిక లోపాలు వచ్చాయని తెలిపారు. ఆన్‌లైన్‌లో పెంకుటిల్లు, రేకుల ఇళ్లను ఉన్న లబ్ధిదారులకు కూడా ఆన్లైన్ ఆర్‌సీసీ ఇళు ‌గా(స్లాబ్) ఉన్నట్లు నమోదుకావడంతో ప్రొసీడింగ్స్ నిలిచిపోయాయని వివరించారు. దీనిపై స్పందించిన పీడీ, రెండు మూడు రోజుల్లో స్పెషల్ ఆఫీసర్‌తో రీ-వెరిఫికేషన్ నిర్వహించి అర్హులైన వారికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చినట్లు గైక్వాడ్ సాయినాథ్ తెలిపారు.

# భీమేశ్వర స్వామి వారిని దర్శించుకున్న పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు

-99.40 లక్షల మంజూరు అయిన సందర్భంగా స్వామివారికి కోడె మొక్కు

-ప్రత్యేక పూజలు చెల్లించుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

వేములవాడ, జూలై, 27, తెలంగాణ పత్రిక.



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి పనుల కోసం గతంలో 150 కోట్లతో రాజన్న ఆలయ అభివృద్ధి జరుగుతున్న సందర్భంలో మళ్లీ 99 కోట్ల నలభై లక్షల రూపాయలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంజూరు చేసిన సందర్భంగా పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భీమేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు కోడి ముక్కు చెల్లించడం జరిగింది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.నిధులు మంజూరు చేసిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేవాదాయ శాఖ మంత్రివర్యులు కొండ సురేఖ పొన్నం ప్రభాకర్ దుద్దిల్ల శ్రీధర్ బాబు అట్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కి వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.గత టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రాజన్న ఆలయం ఏటా 100 కోట్లతో అభివృద్ధి చేస్తామని రాజన్న ఆలయానికి ఒక్క రూపాయి కూడా ఇవ్వని గత ప్రభుత్వం అయితే కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారం వచ్చి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత వేములవాడ రాజన్న ఆలయం పేదల దేవుడు అయినా రాజన్నను అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో 2023, 24 బడ్జెట్లో 50 కోట్లు 2024, 25 బడ్జెట్లో 100 కోట్లు వెచ్చించుకొని శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ నాయకత్వంలో రాజన్న ఆలయాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పనులు తీసుకెళ్తున్న సందర్భంలో మరికొద్ది డబ్బు తక్కువ పడుతున్న సందర్భంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి శాసనసభ్యులు అది శ్రీనివాస్ తీసుకెళ్లిన సందర్భంలో 99 కోట్ల నలభై లక్షల రూపాయలు మంజూరు చేసిన సందర్భంగా ప్రత్యేకమైనటువంటి ధన్యవాదాలు తెలియజేస్తూ వారు ఆయురారోగ్యాలతో సుఖమే జీవితంతో ఉండి వేములవాడ పట్టణాన్ని అన్ని రంగాల్లోకి అభివృద్ధి పదంలో తీసుకెళ్లాలని పట్టణ ప్రజలు కోరడం జరుగుతుందని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మధు తుమ్ మధు, మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, మున్సిపల్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నరాల శేఖర్, కనికరపు రాకేష్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాగారం వెంకటస్వామి, కూరగాయల కొమరయ్య, చిలుక రమేష్, పాత సత్యలక్ష్మి, కౌన్సిలర్లు తోట రాజు, అన్నారం శ్రీనివాస్, కొండా శేఖర్, కొక్కుల బాలకృష్ణ, ఇప్పపుల అజయ్, సిరిగిరి శ్రీకాంత్, వస్తాదు కృష్ణ, కోఆప్షన్ సభ్యులు పీర్ మహమ్మద్, దుర్గం పరశురాం, కట్కూరి శ్రీనివాస్, నాయకులు నాగుల విష్ణు, ముంజ ఉమేందర్, బొందిల మహేష్, కోయల్ కార్ మస్తాన్, అక్కనపెల్లి నరేష్, బైరి సతీష్, సాయిని అంజయ్య, ముద్ర కోల వెంకటేశం, దాడి మల్లేశం, పల్లెపు రాజేందర్,సీరం ప్రసాద్ పోతుగంటి వెంకన్న, ఇన్నారం సాగర్, గుమ్మడి రాజేశం గౌడ్, మైలారం రాము, కొత్త అనిల్, తదితరులు ఉన్నారు.

# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

-ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి,ప్రతినిధి జూలై 27 ( తెలంగాణ పత్రిక )





అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్ బి. శ్రీరాముల తో కలిసి కలెక్టరేట్ సమావేశం మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. రామగుండం నగరానికి చెందిన సాదు సత్తెమ్మ తనకు ప్రభుత్వ నర్సింగ్ కళాశాల గోదావరిఖనిలో ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ కు రాస్తూ పరిశీలించి అవకాశం మేరకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. సుల్తానాబాద్ మున్సిపాలిటీకి చెందిన జి. మల్లేశం హన్మండ్లపల్లి గ్రామం సర్వే నెంబర్ 77ఇ లో 2 ఎకరాలు 28 గుంటల భూమి తాతల నుంచి వస్తుందని దాని వారసత్వ హక్కు దారులకు పట్టా పాస్ పుస్తకాలు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ సుల్తానాబాద్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఎలిగేడు మండలం బుర్హాన్ మియాపేట గ్రామానికి చెందిన గౌర వెంకటయ్య మోసపూరితంగా తన కొడుకు పేరున తదనంతరం భార్య పేరును మార్పిడి చేసుకున్న ఇంటిని మళ్లీ తనపై మార్పిడి చేయాలని నాపై భౌతిక దాడికి పాల్పడే ఇంటి నుంచి వెళ్ళకూడదు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఆర్.డి.ఓ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి రోగికి సకాలంలో మెరుగైన వైద్య సేవలు అందించాలి





-రేగళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆకస్మిక తనిఖీ

-జ్వర కేసులు, రక్త పరీక్షలు, మందుల నిల్వలు, పరిశుభ్రతపై సమగ్ర పరిశీలన.

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జూలై 27

జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రతి రోగికి సకాలంలో నాణ్యమైన, మెరుగైన వైద్య సేవలు అందేలా అధికారులు, వైద్య సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు. సోమవారం లక్ష్మీదేవిపల్లి మండలం రేగళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన సందర్భంగా ఆయన ఈ మేరకు అధికారులకు పలు సూచనలు చేశారు. తనిఖీలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆసుపత్రిలోని ప్రతి వార్డును సందర్శించి పరిశుభ్రత, పారిశుద్ధ్య నిర్వహణ, రోగులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. ఆసుపత్రి ఆవరణ, వార్డులు, మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉండేలా నిరంతరం పర్యవేక్షించాలని, రోగులు ఆసుపత్రికి వచ్చిన నాటి నుంచే ఎలాంటి అసౌకర్యం కలగకుండా వైద్య సేవలు అందించాలని వైద్యాధికారులను ఆదేశించారు. అనంతరం వైద్యాధికారితో మాట్లాడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నమోదవుతున్న ఓపీ వివరాలు, రోజువారీ రోగుల సంఖ్య, గత పది రోజులుగా నమోదైన జ్వర కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలం సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున జ్వరాలపై ప్రత్యేక అప్రమత్తతతో వ్యవహరించాలని, జ్వర లక్షణాలతో వచ్చే ప్రతి రోగికి అవసరమైన పరీక్షలు నిర్వహించి తక్షణమే చికిత్స అందించాలని సూచించారు. గ్రామాల్లో జ్వరాల నివారణకు సంబంధించిన అవగాహన కార్యక్రమాలను కూడా విస్తృతంగా నిర్వహించాలని ఆదేశించారు. రక్త పరీక్షల విభాగాన్ని సందర్శించిన కలెక్టర్ మలేరియా, డెంగ్యూ, హెచ్ఐవీ నిర్ధారణకు అవసరమైన టెస్టింగ్ కిట్ల లభ్యత, నిర్వహిస్తున్న రక్త పరీక్షల వివరాలను తెలుసుకున్నారు. ప్రయోగశాలలో అవసరమైన అన్ని పరీక్షా సామగ్రి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఎలాంటి కొరత తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని సూచించారు. అనంతరం సిబ్బంది హాజరు రిజిస్టర్‌ను పరిశీలించి వైద్యులు, సిబ్బంది విధుల్లో ఉన్నారా లేదా అని తనిఖీ చేశారు. విధి నిర్వహణలో సమయపాలన పాటిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. మందుల నిల్వ గదిని సందర్శించిన జిల్లా కలెక్టర్ అందుబాటులో ఉన్న మందుల నిల్వలు, వాటి గడువు తేదీలు, అవసరమైన మందుల లభ్యతను పరిశీలించారు. మందుల కొరత ఏర్పడకుండా ముందస్తుగా ఇండెంట్లు పంపించి అవసరమైన మందులను నిల్వ ఉంచుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా పాము కాటుకు గురైన బాధితులకు అత్యవసరంగా వినియోగించే యాంటీ స్నేక్ వెనం ఇంజక్షన్లు అందుబాటులో ఉన్నాయా అని పరిశీలించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ఆయుష్ క్లినిక్‌ను సందర్శించి అక్కడ అందిస్తున్న సేవలు, నిల్వలో ఉన్న ఆయుష్ ఔషధాలను పరిశీలించారు. ప్రజలకు ఆయుష్ వైద్య సేవలను కూడా సమర్థవంతంగా అందించాలని సూచించారు. తనిఖీ అనంతరం ఆసుపత్రికి చికిత్స కోసం వచ్చిన రోగులతో జిల్లా కలెక్టర్ నేరుగా మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలు, మందుల లభ్యత, వైద్య సిబ్బంది స్పందనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. రోగుల అభిప్రాయాలను తెలుసుకొని వారికి అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని వైద్యాధికారులకు సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల విశ్వాసాన్ని మరింత పెంచే విధంగా ప్రతి రోగికి సకాలంలో నాణ్యమైన వైద్య సేవలు, అవసరమైన మందులు, పరీక్షా సదుపాయాలు అందుబాటులో ఉండేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశించారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట లక్ష్మీదేవి పల్లి తాసిల్దార్ శిరీష, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి, వైద్యులు సిబ్బంది సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఏటిజి కబడ్డీ అకాడమీకి ఎంపికైన మధిర క్రీడాకారులు




మధిర, తెలంగాణ పత్రిక; జూలై 27:

మహబూబ్‌నగర్‌లోని ఎస్ఏటిజి (SATG) రాష్ట్ర కబడ్డీ అకాడమీలో ఇటీవల నిర్వహించిన ఎంపిక పరీక్షల్లో మధిర మినీ స్టేడియంకు చెందిన క్రీడాకారులు పి. లక్ష్మీ గణేష్ (తండ్రి: మాధవరావు),జె. ఉమేష్ కుమార్ రెడ్డి (తండ్రి: నర్సిరెడ్డి) అత్యుత్తమ ప్రతిభ కనబరిచి అకాడమీలో చోటు దక్కించుకోవడం మధిర ప్రాంతానికి గర్వకారణంగా నిలిచింది. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా యువజన,క్రీడల శాఖ అధికారి (DYSO) టి. సునీల్ రెడ్డి క్రీడాకారులను అభినందించారు. క్రీడాకారులు సాధించిన ఈ విజయం వారి కఠోర శ్రమ, అంకితభావం, నిరంతర సాధనకు నిదర్శనమని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయిలో రాణించి జిల్లా, రాష్ట్రాలకు కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. అదేవిధంగా మధిర మినీ స్టేడియం ఇంచార్జ్ వై. చిన్ని, కబడ్డీ కోచ్ ప్రవీణ్ కుమార్ క్రీడాకారులను ప్రత్యేకంగా అభినందించారు. క్రమశిక్షణతో కూడిన సాధనను కొనసాగిస్తూ తమ ప్రతిభను మరింత మెరుగుపరుచుకుంటే రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో విశేష విజయాలు సాధించగలరని వారు పేర్కొన్నారు.

## నూతన సీఐ సురేందర్ రెడ్డి కి ఘన సన్మానం




రాజేంద్రనగర్ ప్రతినిధి జూలై 27 తెలంగాణ పత్రిక.

రంగారెడ్డి జిల్లా శంషాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ హౌస్ ఇన్స్పెక్టర్ కె నరేందర్ రెడ్డి బదిలీ అనంతరం నూతన సీఐగా సురేందర్ రెడ్డి బాధ్యతలు స్వీకరించగా ఆదివారం నాడు పిల్లోనిగూడ గ్రామస్తులు నూతన సీఐ సురేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిల్లోనీగూడగ్రామ ఉపసర్పంచ్ శ్రీశైలం ముదిరాజ, సీనియర్ నాయకులు జూర్కి రమేష్ పటేల్,కర్రే నరసింహ సుధాకర్, కే మహేష్ పాల్గొన్నారు.

## రాజన్న సిరిసిల్ల జిల్లా సర్పంచ్‌ల ఫోరమ్ ప్రధాన కార్యదర్శిగా రెడ్డవేణి పరశురామ్ నియామకం




వేములవాడ,27, జూలై, తెలంగాణ పత్రిక.

రాజన్న సిరిసిల్ల జిల్లా సర్పంచ్‌ల ఫోరమ్ ప్రధాన కార్యదర్శిగా సంకెపల్లి గ్రామ సర్పంచ్ రెడ్డవేణి పరశురామ్‌ను నియమించారు. జిల్లా సర్పంచ్‌ల ఫోరమ్ అధ్యక్షులు అన్నబోయిన తిరుపతి (ఏటీ యాదవ్) ఆధ్వర్యంలో ఈ నియామకాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా నూతన ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన రెడ్డవేణి పరశురామ్‌కు ఫోరమ్ ప్రతినిధులు, సర్పంచ్‌లు శుభాకాంక్షలు తెలిపారు.సర్పంచ్‌ల సమస్యల పరిష్కారం, గ్రామాల సమగ్ర అభివృద్ధి, స్థానిక ప్రజాప్రతినిధుల హక్కుల పరిరక్షణ కోసం మరింత సమర్థవంతంగా పనిచేయాలని ఆకాంక్షించారు. జిల్లా వ్యాప్తంగా సర్పంచ్‌ల ఐక్యతను బలోపేతం చేస్తూ గ్రామీణాభివృద్ధికి కృషి చేస్తానని నూతన ప్రధాన కార్యదర్శి రెడ్డవేణి పరశురామ్ ఈ సందర్భంగా తెలిపారు.

## ప్రజావాణిలో పలు సమస్యలపై 67 వినతులు

-జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్



జగిత్యాల పట్టణం ప్రతినిధి (తెలంగాణ పత్రిక) జూలై 27

ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు మండలాల నుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 67 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్, జిల్లా రెవెన్యూ అధికారి ప్రసాద్, సంబంధిత జిల్లా స్థాయి అధికారులు, మున్సిపల్ కమిషనర్ లు తదితరులు పాల్గొన్నారు.

## తల్లి వర్ధంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమం



రాజేంద్రనగర్ ప్రతినిధి జూలై 27 తెలంగాణ పత్రిక.

సాయి రక్ష కన్స్ట్రక్షన్స్ మేనేజింగ్ డైరెక్టర్ అన్నెపు ప్రభు ముదిరాజ్ తల్లి గారి వర్ధంతి సందర్భంగా శంషాబాద్ అంబేద్కర్ విగ్రహం వద్ద పేదలకు కార్మికులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం నర్రగిరి అధ్యక్షతన జరిగింది. సందర్భంగా అన్నెపు ప్రభు మాట్లాడుతూ తన తల్లి వర్ధంతి సందర్భంగా ప్రతి సంవత్సరం పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో రాచమల్ల యాదగిరి, ఇండిగో ఎయిర్లైన్స్ మేనేజర్ అరుణ్ ముదిరాజు, సుదర్శన్, సాయి రక్షా కన్స్ట్రక్షన్స్ కార్మికులు సతీష్ ముదిరాజ్,లింగం యాదవ్,రాజు గౌడ్,మల్లేష్ స్నేహితులు విజయ్, శ్రీనివాస్ చారి,దేవేందర్, శైలేందర్, మల్లేష్,గిలక రాజు,రవి,సురేందర్,రాజు యాదవ్,ఉదయ్ కుమార్, కుంభోజు ప్రవీణ్, బంధుమిత్రులు,కార్మికులు పాల్గొన్నారు.

## గ్రామాలలో ఉన్న పనులను వేగవంతం చేసి ప్రజల సమస్యలను పరిష్కరించాలి



రాజేంద్రనగర్ ప్రతినిధి జూలై 27 తెలంగాణ పత్రిక.

రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండల కార్యాలయంలో స్థానిక శాసనసభ సభ్యుడు ప్రకాష్ గౌడ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. సందర్భంగా వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో మండల వ్యాప్తంగా జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలు,మౌలిక సదుపాయాల కల్పనపై సమీక్ష నిర్వహించారు. గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న పనులను వేగవంతం చేసి, ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు ఆయన సూచించారు. క్షేత్రస్థాయిలో ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత చేరువయ్యేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని దిశానిర్దేశం చేశారు.ఈ సమావేశంలో వివిధ శాఖల ఉన్నతాధికారులు, మండల పరిధిలోని గ్రామపంచాయతీల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# తెలంగాణలో రాబోయే అన్ని ఎన్నికల్లో దళితులకు 15 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి

-సూర్యాపేట బిజెపి పార్టీ జిల్లా దళిత మోర్చా అధ్యక్షుడు బొజ్జ పరశురాం మాదిగ డిమాండ్

లితెలంగాణ పత్రిక, సూర్యాపేట, జులై 27లి

తెలంగాణలో రాబోయే అన్ని ఎన్నికలలో దళితులకు 15 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని తెలంగాణ బిజెపి రాష్ట్ర దళిత మోర్చా అధ్యక్షులు శ్రీ క్రాంతి కిరణ్ సూచనల మేరకు ఈరోజు సూర్యాపేట జిల్లా కలెక్టర్ శ్రీ తేజస్ నందలాల్ పవర్ గారికి వినతి పత్రం సమర్పించడం జరిగింది. 2026 జనాభా ప్రాతిపదికన దళితులకు 15% రిజర్వేషన్ అమలు చేయాల్సిందిగా కలెక్టర్ గారికి విజ్ఞప్తి చేయడం జరిగింది. పాత పద్ధతులతో కాకుండా దళిత జనాభా కనుగుణంగా దళితులకు సీట్లు కేటాయించాలని సూర్యాపేట జిల్లా దళిత మోర్చా అధ్యక్షులు బోజ్జ పరశురాం మాదిగ కోరారు. కేంద్ర ప్రభుత్వం ఉద్యోగులు , విద్యాసంస్థల విధానాలలో 15 శాతం ఎలా అమలు చేస్తుందో ఆ విధంగా అమలు చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించాలని మా తరఫున కలెక్టర్ గారికి విన్నవం చేయడం జరిగింది.



దళితులకు 15 శాతం రిజర్వేషన్ అమలు చేయడం వలన ఎదురవుతున్న ప్రజా సమస్యలను మా ప్రజా



ప్రతినిధుల ద్వారా ప్రభుత్వానికి ఎక్కువగా నిర్వహించుకోవడం జరుగుతుంది. దళితులకు 2009 జనాభా ప్రాతిపదికన కాకుండా 2026 జనాభా ప్రాతిపదికన 15% రిజర్వేషన్లను తెలంగాణలో కచ్చితంగా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అన్నారు. జిల్లా బిజెపి ఆఫీస్ సెక్రటరీ రవివర్మ,జిల్లా బిజెపి సీనియర్ నాయకులు దాసరి వెంకన్న, జంపాల రామచంద్రయ్య,జానకి రాములు, శివ ,సంపత్ ,ప్రేమ్ కుమార్, గణేష్, మురళి ,రోహిత్ తదితర నాయకులు పాల్గొనడం జరిగింది.

# రైతుబజార్ సమస్యలకు వ్యాపారస్తులతో సమీక్షా నిర్వహించిన సీఐ కరుణాకర్ కమిషనర్ సత్యప్రణవ్

-రోడ్డుపై ఉన్న చిరు వ్యాపారులను రైతు బజార్‌లోకి తరలింపు

జగిత్యాల, జూలై 27 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల పట్టణంలోని రైతు బజార్ పరిసర ప్రాంతంలో కూరగాయల వ్యాపారులు రహదారుల పై వ్యాపారం నిర్వహించడం వల్ల గత కొంతకాలంగా తీవ్రమైన ట్రాఫిక్ రద్దీ ఏర్పడి వాహనదారులు పాదచారులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యపై ప్రజల నుంచి పలుమార్లు ఫిర్యాదులు అందిన నేపథ్యంలో శాశ్వత పరిష్కారం దిశగా టౌన్ సీఐ పి. కరుణాకర్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ ఎస్సై బోదాసు మల్లేష్ మున్సిపల్ కమిషనర్ సత్యప్రణవ్ వార్డు కౌన్సిలర్ అరవ లక్ష్మి వ్యాపారస్తుతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చెసి శాశ్వత పరిష్కారం దిశగా సమీక్షా సమావేశం నిర్వహించారు. రైతు బజార్ ప్రాంగణంలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి రహదారులపై



వ్యాపారం నిర్వహిస్తున్న హోల్‌సేల్ రిటైల్ కూరగాయల వ్యాపారులతో రోడ్డుపై ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులను వివరించి రైతు బజార్ ప్రాంగణంలోనే వ్యాపారం నిర్వహించాలని అవగాహన కల్పించారు. అధికారుల విజ్ఞప్తికి వ్యాపారులు సానుకూలంగా స్పందించి స్వచ్ఛందంగా రైతు బజార్‌లోకి వెళ్లి తమ వ్యాపారాలను ప్రారంభించారు. రైతు బజార్ ప్రాంగణంలోకి ద్విచక్ర వాహనాలు ఆటో రిక్షాలు



ప్రవేశించకుండ మార్కెట్ ప్రవేశ ద్వారాల వద్ద రెండు నిషేధ ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. దీంతో మార్కెట్‌లో పాదచారుల రాకపోకలు మరింత సురక్షితంగా ట్రాఫిక్ రద్దీ గణనీయంగా తగ్గిందని తెలిపారు. రైతు బజార్ వెలుపల రహదారులపై కూరగాయల వ్యాపారం నిర్వహించకుండ అందరూ సహకరించాలని నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.

# వికలాంగుడి పై దాడి చేసిన వారిపై వెంటనే కేసు నమోదు చేయాలి

-వికలాంగులపై దాడులను ఖండించిన తెలంగాణ పునర్వాస అభివృద్ధి ఆర్గనైజేషన్ స్టేట్ ప్రెసిడెంట్ సటి సాయన్న

నిర్మల్ జిల్లా ప్రతినిధి జూలై 27 (తెలంగాణ పత్రిక(

నిర్మల్ జిల్లా దిలావర్ పూర్ మండల్ కాల్వ గ్రామంలో వేరే వారి స్థలం ఆక్రమించి ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తున్నారని కాల్వ గ్రామానికి చెందిన చింతపండు భోజమ్మ కొడుకు గత సోమవారం తేదీ 13-07-2026 నాడు గ్రీవెన్స్ లో కలెక్టర్ గారికి ఫిర్యాదు చేయడం జరిగింది ఆ యొక్క ఫిర్యాదు కలెక్టర్ గమనించి నిర్మల్ డిపిఓ కి రాశి ఇవ్వడం జరిగింది నిర్మల్ డిపిఓ మండల్ ఎంపీడీవో కి రాసి ఇవ్వడం జరిగింది కాల్వ గ్రామ పంచాయతీ సెక్రెటరీకి రాసి ఇచ్చారు కాల్వ గ్రామపంచాయతీ సెక్రటరీ 17-07-2026 ఆ యొక్క స్థలంలో ఇందిరమ్మ నిర్మాణం చేపడుతున్న చింతపండు ముత్తవ్వ మరియు చింతపండు భోజబోకు నోటీసు అందజేశారు వీరు ఇద్దరు కలిసి 18-07-2026 నాడు ఉండాలని కోరగా ఇరుగుపొరుగువారు 18 తేదీనాడు గ్రామ పంచాయతీ సెక్రెటరీ ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేపడుతున్న దగ్గరికి వచ్చి ఇరుగుపొరుగు వారిని పిలిచి అడగగా వాళ్లు స్థలాన్ని కొలతలు చేయనీయకుండా ఆపివేశారు ఈ యొక్క విషయం ఎంపీఓ దగ్గరికి వెళ్లడం జరిగింది ఎంపీఓ తేదీ 20-07-2026 నాడు వచ్చి ఇరుగుపొరుగు వారిని పిలిచి కొలతలు చేస్తామంటే చేయనియ్యకుండా గ్రామ పెద్దలు గొడవ చేశారు గొడవ పెద్దగా అయింది పెద్దగా అవ్వడంతో గ్రామ పెద్దలు దాదాపు 12 మంది చింతపండు భోజమ్మ కుటుంబం పై గ్రామ పెద్దలు ఒక వికలాంగుడు అని చూడకుండా వికలాంగుడు అయినా కుటుంబంపై దాడి చేయడం జరిగింది చింతపండు బోజవ్వ కుటుంబం పై దాడి చేసిన వారు ఆమెడ రామ రెడ్డి ఇప్ప నర్సారెడ్డి సాకలి



లింగన్న లోలం రాజు అందకూర్ గంగాధర్ మందసత్యం మంద పోశెట్టి సందు గారి లక్ష్మి నాకిడి పోసాని చింతపండు అరుణ్ కుమార్ చింతపండు విలాస్ గట్టు స్వామి కుస్తాపురం దేవన్న వీరు అందరు కలిసి దాడి చేశారు దాడి చేయడంతో ఆ కుటుంబీకులు దెబ్బలు తగలడంతో వెంటనే చింతపండు లక్ష్మి 100 డయల్ను సంప్రదించగా పోలీసు వారు వచ్చారు పోలీసు వారు వచ్చి వీళ్ళ అందరిని పోలీస్ స్టేషన్ కు తీసుకపోవడం జరిగింది పోలీస్ స్టేషన్లో ఎస్సై ఇందిరమ్మ ఇల్లు కడుతున్న వారి స్టేట్మెంట్ మాత్రమే తీసుకున్నారు ఎవరికైతే దెబ్బలు తగిలాయో వారి స్టేట్మెంట్ తీసుకోలేదు గ్రామ పెద్దలు అందరూ కూడా స్థలం ఆక్రమించి ఇల్లు కడుతున్న వారికి సపోర్ట్ చేస్తున్నారు అని పునర్వాస అభివృద్ధి ఆర్గనైజేషన్ స్టేట్ ప్రెసిడెంట్ సటి సాయన్న సోమవారం విలేకరుల కొలతలు లేకుండా ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ఎవరు చేశారని అడిగారు ఇప్పటికైనా ఏ ఒక్క ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేపడితే సరిగా హద్దులు ఉంటేనే ఇంద్రమ్మ ఇల్లు మంజూరు చేయాలని చెప్పారు హద్దులు లేకుండా ఇంద్ర మహిళకు పరిమిషన్ ఇచ్చిన అధికారులని విధుల నుంచి తొలగిస్తామని కూడా చెప్పారు ఈ సమావేశంలో సటి సాయన్న మాట్లాడుతూ వికలాంగులపై ఇప్పటికైనా దాడులు ఆపివేయలని లేని యెడల నిర్మల్ జిల్లాలో వికలాంగుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం చేపడతామని తెలిపారు ధర్నా కార్యక్రమం కాకుండా ఆమరణ నిరాహార దీక్ష కూడా చేపడతామని విలేకర్ల సమావే శంలో తెలిపారు ఇట్టి విషయంపై సీఐ డి.ఎస్.పి మరి యు ఎస్పీ పోలీస్ వారు దివ్యాంగుల పై దాడి ఇప్పటి కైనా ఆపాలని తెలంగాణ పునర్వాస అభివృద్ధి ఆర్గనై జేషన్ స్టేట్ ప్రెసిడెంట్ సటి సాయన్న తెలిపారు ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా ప్రెసిడెంట్ తేనుగొండ ముత్యం జిల్లా వైస్ ప్రెసిడెంట్ కే భగవాన్ జిల్లా సెక్రె టరీ చింతపండు నరసయ్య క్యాషియర్ భూమేష్ వెంకటేష్ సముద్రాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

# ఓటు హక్కు పోతే పౌరసత్వమే ప్రశ్నార్థకం

**-ఓటు హక్కు పరిరక్షణే ప్రజాస్వామ్యానికి పునాది**
**-డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

మధిర, తెలంగాణ పత్రిక; జూలై 27:
భారత రాజ్యాంగం పౌరులందరికీ కల్పించిన ఓటు హక్కును పరిరక్షించడమే ప్రజాస్వామ్యానికి అసలైన సూత్రమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఓటర్ల జాబితా సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియలో కాంగ్రెస్ పార్టీ బిఎల్ఏలు బాధ్యతాయుతంగా వ్యవహరించారని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కితాబిచ్చారు. మధిర నియోజకవర్గానికి చెందిన బిఎల్ఏలు, వారి కుటుంబ సభ్యులతో మాటూరుపేటలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు.

దేశవ్యాప్తంగా ఇతర రాజకీయ పార్టీలకు చెందిన ఓటర్ల పేర్లను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతికత ద్వారా గుర్తించి తొలగించే కుట్రలు జరుగుతున్నాయని భట్టి ఆరోపించారు. బీజేపీ నేతృత్వంలో ఇప్పటికే అనేక రాష్ట్రాల్లో ఈ రకంగా ఓట్లను తొలగించి లబ్ధి పొందారని ఆరోపించారు.



ఇది ప్రజాస్వామ్యానికే తీవ్ర ప్రమాదకరమని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఓటు హక్కును కోల్పోతే భవిష్యత్తులో రేషన్ కార్డులు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఆఖరికి ఈ దేశ పౌరసత్వం కూడా ప్రశ్నార్థకమై డిటెన్షన్ సెంటర్లకు వెళ్లాల్సిన దారుణ పరిస్థితులు వస్తాయని హెచ్చరించారు. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతీ ఒక్కరికీ కాపాడే బాధ్యత కాంగ్రెస్ సైనికులుగా బిఎల్ఏలదేనని స్పష్టం చేశారు. సొంత వ్యాపారాలు, కుటుంబ వ్యవహారాలను పక్కనపెట్టి నెల రోజులుగా సామాజిక బాధ్యతగా పనిచేస్తున్న బిఎల్ఏలను, వారి వెనుకనుంచి ప్రోత్సహిస్తున్న కుటుంబ సభ్యులను భట్టి విక్రమార్క ప్రత్యేకంగా అభినందించారు. పార్టీ కోసం నిరంతరం కష్టపడే ప్రతీ బిఎల్ఏ కుటుంబం బాధ్యతను, వారి పిల్లల చదువు, ఉద్యోగ అవకాశాలలో సహకారాన్ని పార్టీ తీసుకుంటుందని ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు. మధిర నియోజకవర్గంలో ఇప్పటివరకు దాదాపు 90 శాతం ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ పూర్తయిందని తెలిపారు. మిగిలిన 10 శాతంలో చనిపోయిన వారి వివరాలను తొలగించడం, శాశ్వతంగా వేరే ప్రాంతాలకు వలస వెళ్లిన వారిని గుర్తించడం వంటి పనులను బూత్‌ల వారీగా పరిశీలించి 100 శాతం నమోదు ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. కంట్రోల్ రూమ్ ద్వారా నిరంతరం పర్యవేక్షిస్తున్న పీసీసీ ప్రతినిధులను అభినందిస్తూ, బిఎల్ఏలు ఎటువంటి విసుగు చెందకుండా సమన్వయంతో పనిచేసి ఈ నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని ఉప ముఖ్యమంత్రి కోరారు.

# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో ఆలస్యం చేయకూడదు: జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

నిర్మల్ జిల్లా ప్రతినిధి జులై 27 (తెలంగాణ పత్రిక)
ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో ఆలస్యం చేయకూడదని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఆయన స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆయా శాఖల అధికారులు ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. మండలాల వారీగా పెం



డింగ్ లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులకు సంబంధించి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా, ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను కలెక్టర్ కు సమర్పించారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, డిఆర్ఓ రాథోడ్ రమేష్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచిత విద్యా సామగ్రి పంపిణీ

**-ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం**

మేడ్చల్ జులై 27 తెలంగాణ పత్రిక
సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మేడ్చల్ పట్టణం 297వ డివిజన్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా స్కూల్ బ్యాగులు, నోట్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆర్ఆర్ ఫౌండేషన్ అధినేత, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామన్నగారి రాఘవేంద్ర గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు స్వహస్తాలతో విద్యా సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా రాఘవేంద్ర గౌడ్ మాట్లాడుతూ, పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు ఆర్థిక ఇబ్బందుల కారణంగా విద్యకు దూరం కాకూడదనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల్లో అపారమైన ప్రతిభ ఉందని, వారికి అవసరమైన ప్రోత్సాహం, సౌకర్యాలు కల్పిస్తే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని అన్నారు. విద్యార్థుల అభివృద్ధికి తమ ఆర్ఆర్ ఫౌండేషన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిసా





_మని స్పష్టం చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు రాఘవేంద్ర గౌడ్ సేవా కార్యక్రమాన్ని అభినందిస్తూ, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బ్యాగులు, నోట్ పుస్తకాల పంపిణీ చేయడం ద్వారా వారి తల్లిదండ్రులపై ఆర్థిక భారం తగ్గుతుందని పేర్కొన్నారు. విద్యార్థులకు ఇది కొత్త విద్యా సంవత్సరంలో ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రైతాంగానికి గిట్టుబాటు ధర కల్పించాలి

**-రైతు సమస్యలపై పోరాటాలకు శ్రీకారం చుట్టనున్న జాతీయ మహాసభలు**
**-అన్నారం గ్రామంలో రైతులతో జూలకంటి**

మిర్యాలగూడ ప్రతినిధి//జులై 27:(తెలంగాణ పత్రిక):-
నల్గొండ కేంద్రంగా నవంబర్ మాసంలో మొట్ట మొదటిసారిగా జాతీయ రైతు మహాసభలు జరగనున్నాయని దానికి రైతాంగం ఆర్థిక హార్దిక సహాయాలను అందజేయాలని సభలు విజయవంతం చేయాలని రైతు సంఘం జాతీయ నాయకులు మహాసభల ఆహ్వాన సంఘం అధ్యక్షులు జూలకంటి రంగారెడ్డి కోరారు. సోమవారం నాడు మిర్యాలగూడ మండలం అన్నారం గ్రామంలో పొలాల్లో నాట్లు వేస్తున్న రైతాంగం దగ్గరికి వెళ్లి వారి కష్టాలను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా గ్రామంలోని రైతాంగాన్ని కలిసి మహాసభలకు ఆర్థికంగా సహాయం చేయాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరు గాలాలు కష్టించి పని చేసిన రైతాంగానికి గిట్టుబాటు ధర కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమైనాయిని ఆయన



అన్నారు. ప్రభుత్వాలు ఎన్నికల సందర్భంగా రైతులకు కల్లబొల్లి మాటలు చెప్పి రైతును రాజు చేస్తామని ప్రకటనలు చేయడం తప్ప వారికి చేసింది శూన్యమని అన్నారు. రుణమాఫీ చేస్తామని బూర్జువ పార్టీలు ఉపన్యాసాలతో ప్రజలను ఆకట్టుకుని అధికారం వచ్చిన తర్వాత దాని గురించి ప్రస్తావన చేయకుండా వాగ్దానాలను విస్మరిస్తారని విమర్శించారు. వ్యవసాయానికి ఉచిత కరెంటు ఇస్తామని మాట ఇచ్చి దాన్ని అమల్లో అనేక సందేహాలను వెలిబుచ్చుతూ మాట తప్పే ఆలోచన చేస్తున్నారని దీన్ని చూస్తూ రైతాంగం సహించబోదని వారు హెచ్చరించారు. రైతు లేనిది అభివృద్ధి జరగదని వారిని బుజ్జగిస్తున్నారు తప్ప వారికి పెన్షన్ గాని భరోసా సౌకర్యాలు కానీ కల్పించకపోవడం శోచనీయమన్నారు. రైతుల ఎదుర్కొంటున్న ఇలాంటి సమస్యలపై జాతీయ స్థాయిలో జరిగే మహాసభలో చర్చించి పలు తీర్మానాలు చేసి సమర శీలా పోరాటాలకు సమాయత్తం చేయనున్నట్లు వారు తెలిపారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం జరిగిన నలగొండ జిల్లాలో మహాసభలు జరపాలని ఆలోచన జాతీయ రైతు సంఘం చేసిందని వారు తెలిపారు.మొట్ట మొదటిసారిగా నల్గొండలో జాతీయ మహాసభల సందర్భంగా రైతులు తమకు తోచిన విధంగా సహకరించి మహాసభలను విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు డబ్బి కార్ మల్లేష్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి వీరేపల్లి వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ సభ్యులు మంగారెడ్డి మండల కార్యదర్శి రవి నాయక్, నాయకులు అప్పారావు, కాగా అన్నారం గ్రామంలో కాంతారెడ్డి, ఉమాకాంత్ రెడ్డి, వెంకట్ రెడ్డి, కోటిరెడ్డి, బెనర్జీ, కన్యా నాయక్, రైతులు మహాసభల జయప్రదానికి సహకరించారు.

## 29 వరకు మధిర రైతు వేదికలో విత్తనమేళా

**-ప్రారంభించిన కలెక్టర్**



మధిర, తెలంగాణ పత్రిక; జూలై 27:
మధిర రైతు వేదికలో ఏర్పాటుచేసిన విత్తనమేళా కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎల్-నీనో పరిస్థితుల్ని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు తక్కువ నీటితో సాగయ్యే పెసర, మినుము, కంది, బొబ్బర్లు, నువ్వులు, జొన్నలు, కూరగాయల పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. ఇందుకోసం రైతులందరికీ ప్రస్తుత పరిస్థితుల్లో వేసుకోవాల్సిన విత్తనాలను ప్రభుత్వం తరపున రైతు వేదికల్లో అందుబాటులో ఉంచిందని తెలిపారు. రైతులందరూ ఈనెల 29 వరకు మూడు రోజులు రైతు వేదికలో నిర్వహించే ఈ విత్తనమేళానీ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మధిర ఏఎంసీ చైర్మన్ బండారు నరసింహారావు, మధిర ఏ డి ఏ వాణిశ్రీ, ఏ ఆర్ ఎస్ శాస్త్రవేత్త నాగస్వాతి, ఏవో సాయి దీక్షిత్, ఏఈవోలు, ప్రజా ప్రతినిధులు, రైతులు , విత్తన డీలర్లు పాల్గొన్నారు.

## యువత ఛత్రపతి సాహు మహారాజ్ ను స్ఫూర్తిగా తీసుకోవాలి

**-బిఎస్పీ నిర్మల్ జిల్లా అడ్వకేట్ జగన్ మోహన్ అధ్యక్షులు**



నిర్మల్ జిల్లా ప్రతినిధి జూలై 27 (తెలంగాణ పత్రిక)
బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) ఆధ్వర్యంలో 124వ రిజర్వేషన్స్ డే కార్యక్రమాన్ని పార్టీ కార్యాలయంలో నిర్వహించుకోవడం జరిగింది.సమావేశంలో జిల్లా అధ్యక్షుడు అడ్వకేట్ జగన్ మోహన్ మాట్లాడుతూ. ఛత్రపతి సాహు మహారాజ్ భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా వెనుకబడిన ప్రజల కోసం 1902 జులై 26న 50 శాతం రిజర్వేషన్లు కల్పించిన గొప్ప మహనీయుడు ఛత్రపతి సాహుజి మహారాజ్ అని అన్నారు. బహుజనులకు రిజర్వేషన్లు సాధించేందుకు చేసిన చారిత్రక కృషిని కొనియాడారు. సామాజిక న్యాయం, సమాన అవకాశాల కోసం రిజర్వేషన్లు ఎంత అవసరమో వివరించారు.రిజర్వేషన్లు బహుజనుల అభివృద్ధికి బలమైన పునాదిగా నిలిచాయని పేర్కొన్నారు గ్రామ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడానికి నాయకులు, కార్యకర్తలు తమ వంతు త్యాగాలు చేసి సాహుజీమహారాజ్ గారిని స్ఫూర్తిని తీసుకోవాలని జగన్ మోహన్ అన్నారు, ప్రజల్లోకి పార్టీ సిద్ధాంతాలను విస్తృతంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అడ్వకేట్ జగన్ మోహన్,జిల్లా ప్రదాన కార్యదర్శి చింతకుంట రాజేశ్వర్,ఉపాధ్యక్షులు లక్ష్మీ యాదవ్,కార్యదర్శి చెరుకు రాజ్యం,సభ్యులు కాటం ప్రభాకర్,చాకటి ఆనంద్,ఖానాపూర్ అసెంబ్లీ ఇన్‌చార్జి జోసెఫ్ గంగారాం,ముదోల్ నియోజకవర్గం ఇంచార్జ్ పవార్ లక్మణ్,నియోజకవర్గం అద్యక్షులు వాగ్మారే విలాస్,ప్రదాన కార్యదర్శి చాకటి నిఖిల్,దగ్డే కరణ్,దగ్డే అంబదాస్ మరియు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అడపా లచ్చయ్య దొర కుటుంబానికి టీఎస్ఐడీసీ చైర్మన్ మువ్వా పరామర్శ



తెలంగాణ పత్రిక, దమ్మపేట, జూలై 27
తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయబాబు దమ్మపేట మండలం, మందలపల్లి లో అడపా లచ్చయ్య దొర తల్లి ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు. చిత్రపటానికి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. పరామర్శించిన వారిలో దమ్మపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కక్కిరాల రమేష్, వాసం శ్రీను, అత్తులూరి వెంకట రామారావు, చిన్నశెట్టి యుగంధర్, పగడాల రాంబాబు, సొంగా ఏసుమణి, గుజ్జుల శ్రీనివాసరావు, చింతలపాటి మురళీ, తాండ్ర ప్రభాకరరావు, సాయిల నరసింహారావు, ఈశ్వరప్రగడ నాగభూషణం, పానుగంటి లక్ష్మణ్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## మేడ్చల్ నూతన సీ.ఐ. అంజిరెడ్డిని సన్మానించిన మేడ్చల్ మున్సిపాలిటీ బిజెపి నాయకులు



మేడ్చల్ జులై 27 తెలంగాణ పత్రిక

మేడ్చల్ సీ.ఐ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అంజిరెడ్డిని మేడ్చల్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షురాలు జల్లి శైలజ హరినాథ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువ కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ రూరల్ జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు పాతూరి ప్రభాకర్ రెడ్డి,మేడ్చల్ రూరల్ జిల్లా బిజెపి కోశాధికారి లవంగ శ్రీకాంత్, మేడ్చల్ మున్సిపాలిటీ బిజెపి ప్రధాన కార్యదర్శి కానుకంటి వంశీ విజయ్ వంజరి, ఉపాధ్యక్షులు సర్వేశ్వర రెడ్డి,బీజెవైఎం జిల్లా నాయకులు బొజ్జ రాఘవ రెడ్డి,మేడ్చల్ మున్సిపాలిటీ బిజెపి కార్యదర్శులు సత్యనారాయణ రెడ్డి, డీ.సాయి, విష్ణు, కార్యవర్గ సభ్యులు దగ్గు రాజు,నాయకులు అనిల్, గోపు నాగరాజు, సదామణి నరేందర్, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## పిహెచ్‌డీ సాధించిన గ్రామ పంచాయతీ కార్యదర్శి నరేష్‌కు ఘన సన్మానం



మాడుగులపల్లి// నల్గొండ//జూలై 27:(తెలంగాణ పత్రిక):-

తోపుచర్ల గ్రామ పంచాయతీ కార్యదర్శి పూసపాటి నరేష్ డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ పీ హెచ్ డి డిగ్రీని విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు మర్యాదపూర్వకంగా శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మరిన్ని ఉన్నత ఉద్యోగాలు సాధించి, గ్రామ అభివృద్ధికి మరింత సేవలు అందించాలని ఆకాంక్షించారు. గ్రామ ప్రజలకు ఆదర్శంగా నిలిచిన నరేష్‌ను పలువురు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు గౌని నిరంజన్, పేరుమళ్ల భరత్, వల్లబ్ దాస్ దేవయ్య, కిన్నెర శ్రవణ్, నూకపంగా లచ్చయ్య, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన లక్ష్మీనారాయణ ని పరామర్శించిన నూకల వేణుగోపాల్ రెడ్డి



మిర్యాలగూడ ప్రతినిధి// జులై 27:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ పట్టణంలోని దుర్గా శంకర హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న 21వ వార్డు నివాసి కడముత్తూరు లక్ష్మీనారాయణ ని ఈరోజు నూకల వేణుగోపాల్ రెడ్డి నేరుగా వెళ్లి పరామర్శించారు. రోడ్డు ప్రమాదంలో కాలు ఫ్రాక్చర్ అవ్వడంతో నిన్న సాయంత్రం లక్ష్మీనారాయణ కి సర్జరీ జరిగింది. అనే విషయం తెలిసిన వెంటనే స్పందించిన నూకల వేణుగోపాల్ రెడ్డి హాస్పిటల్‌కు చేరుకుని ఆయనను పరామర్శించారు. అనంతరం ఆయన ఆరోగ్య పరిస్థితిని డాక్టర్ల ద్వారా అడిగి వివరాలను తెలుసుకున్నారు. బాధితుడికి మెరుగైన ఉచిత వైద్యం, సరైన సంరక్షణ అందించాలని ఆసుపత్రి వైద్యులను, సిబ్బందిని కోరడం జరిగింది. ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికీ అండగా నిలవడమే మన బాధ్యత. లక్ష్మీనారాయణ త్వరగా కోలుకుని, సంపూర్ణ ఆరోగ్యంతో ఇంటికి తిరిగి రావాలని వారు అన్నారు.

## నూతన కాంగ్రెస్ కమిటీ పట్టణ, మండల అధ్యక్షులను సన్మానించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ ప్రతినిధి//జూలై 27:(తెలంగాణ పత్రిక):-





మిర్యాలగూడ నియోజకవర్గంలో నూతనంగా నియమితులైన కాంగ్రెస్ పార్టీ పట్టణ, మండలాల కమిటీల అధ్యక్షులకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మిర్యాలగూడ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం రాజీవ్ భవన్ లో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నూతనంగా ఎన్నికైన అధ్యక్షులను శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మహ్మద్ మోయిజ్, కోడిరెక్క ఇంద్ర కుమార్, మిర్యాలగూడ మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుండు నరేందర్, వేములపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు రెగంటి రవీందర్ రెడ్డి, దామరచర్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొర్ర నాగునాయక్ ను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి గారు మాట్లాడుతూ, నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తెలంగాణ కాంగ్రెస్ కమిటీ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఇంచార్జ్ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, కుందూర్ జానారెడ్డి, నల్గొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, డీసీసీ అధ్యక్షులు పున్నా కైలాష్ నేత, ఆశీర్వాధాలతో వారి ఆదేశాలు, ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేయాలని సూచించారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, పార్టీ కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ సంస్థాగతంగా కాంగ్రెస్ పార్టీని మరింత బలపర్చాలని నూతన అధ్యక్షులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆలేరులో SIR సమీక్షా సమావేశం







**-99 శాతం పని పూర్తి చేసిన బీఎల్ఏలకు రూ.5 వేల ప్రోత్సాహకం**

**-మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి**

పాలకుర్తి/తొర్రూరు (తెలంగాణ పత్రిక ప్రతినిధి పున్నం సారయ్య :

ఆలేరు నియోజకవర్గంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ూ×=) పనుల పురోగతిపై సోమవారం ఆలేరులో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర రోడ్లు, భవనాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నియోజకవర్గంలో ూ×= పనులు 99 శాతం పూర్తిచేసిన బూత్ లెవల్ ఏజెంట్ల (బీఎల్ఏలు) సేవలను అభినందించారు. వారి కృషికి గుర్తింపుగా ఒక్కొక్కరికి రూ. 5 వేల చొప్పున ప్రోత్సాహక నగదును అందజేశారు. మిగిలిన ఒక శాతం పనులను వారం రోజుల్లో పూర్తి చేసి ఆలేరును రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలపాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఆలేరు ూ×= ఇన్‌చార్జి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి నియోజకవర్గంలోని మండలాలు, గ్రామాల వారీగా ూ×= పనుల పురోగతిని పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య నాయకత్వం, కార్యకర్తల సమష్టి కృషితో ఆలేరు రాష్ట్రంలోనే ముందంజలో నిలిచిందని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ సారయ్య, భువనగిరి పార్లమెంట్ టీపీసీసీ ఇన్‌చార్జి డా. లింగయ్య యాదవ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఈ.వి. శ్రీనివాస్‌రావు తదితరులు ప్రసంగించి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కార్యకర్తలకు సూచించారు. సమావేశంలో పార్టీ జిల్లా, మండల అధ్యక్షులు, సర్పంచులు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, సీనియర్ నాయకులు, 500 మందికి పైగా బీఎల్ఏలు పాల్గొన్నారు. 99 శాతం పని పూర్తిచేసిన బీఎల్ఏలను మంత్రి, ఎమ్మెల్యే చేతుల మీదుగా సన్మానించి నగదు ప్రోత్సాహకాన్ని అందజేశారు.

## మేడ్చల్ పెద్ద చెరువు, తుమ్మ చెరువులను పరిరక్షించాలి బీజేపీ నాయకులు వినతి

మేడ్చల్ జులై 27 తెలంగాణ పత్రిక

మేడ్చల్ ప్రజలకు ప్రధాన నీటి వనరులైన పెద్ద చెరువు, తుమ్మ చెరువులను ఆక్రమణలు, మురుగునీరు, చెత్తాచెదారం నుంచి రక్షించాలని మేడ్చల్ మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షురాలు జల్లి శైలజ హరినాథ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆమె ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు మేడ్చల్ మున్సిపల్ కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించారు. జల్లి శైలజ హరినాథ్ మాట్లాడుతూ, చెరువుల పరిరక్షణ కోసం పలుమార్లు వినతిపత్రాలు ఇచ్చినా అధికారులు ఇప్పటివరకు స్పందించలేదని విమర్శించారు. పెద్ద చెరువు, తుమ్మ చెరువుల్లోకి మురుగునీరు చేరడం, చెత్తాచెదారం పేరుకుపోవడం, శిఖం భూములు ఆక్రమణలకు గురికావడం, శిఖం అనుకుని అక్రమ వెంచర్లు వెలుస్తున్నా సంబంధిత శాఖలు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జీహెచ్‌ఎంసీ, ఇరిగేషన్, రెవెన్యూ శాఖలు సమన్వయంతో పనిచేసి చెరువులను పరిరక్షించాలని కోరారు. వినతిపత్రంలో చెరువుల్లోకి వస్తున్న మురుగునీటిని వెంటనే నిలిపివేయాలని, చెత్తాచెదారాన్ని తొలగించాలని, శిఖం భూముల ఆక్రమణలను తొలగించాలని, అక్రమ వెంచర్లపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, చెరువుల హద్దులను సర్వే చేసి శాశ్వత సరిహద్దు రాళ్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అధికారులు తక్షణ చర్యలు చేపట్టకపోతే భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రజలను సమీకరించి ఆందోళనలు, ధర్నాలు, ముట్టడులు నిర్వహించడంతో పాటు అవసరమైతే న్యాయస్థానాన్ని కూడా ఆశ్రయిస్తామని జల్లి శైలజ హరినాథ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాతూరి ప్రభాకర్ రెడ్డి, లవంగ శ్రీకాంత్, తాళ్ళపల్లి మురళీ గుప్త, రాగం అర్జున్, బొజ్జ రాఘవ రెడ్డి, కానుకంటి వంశీ విజయ్ వంజరి, మైసరి రాజు వంజరి, సర్వేశ్వర రెడ్డి, బండి విష్ణు, డీ.సాయి, సత్యనారాయణ రెడ్డి, దగ్గు రాజు, ధాత్రిక లక్ష్మణ్, చీర్ల సత్యనారాయణ, చెరువుకొమ్ము శ్రీనివాస్ గౌడ్, బొజ్జ వంశీ రెడ్డి తదితర బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# పాలకుర్తిలో జోరుగా అభివృద్ధి పనులు







**-శంకుస్థాపనలు.. ప్రారంభోత్సవాలతో ( గ్రామాల్లో సందడి**

**-ప్రజా సమస్యల పరిష్కారానికి క్షేత్రస్థాయిలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**

పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక) ప్రతినిధి పున్నం సారయ్య :

పాలకుర్తి నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయి. గ్రామాలు, తండాలాల్లో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోంది. ఈ క్రమంలో రహదారులు,స్వయం సహాయక కమ్యూనిటీ భవనాల అభివృద్ధికి కొత్త పనులకు శంకుస్థాపనలు నిర్వహిస్తూనే, పూర్తయిన పనులను ప్రజలకు అంకితం చేస్తూ ప్రారంభోత్సవాలు చేపట్టారు. నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి నిత్యం ప్రజాక్షేత్రంలో పర్యటిస్తూ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. గ్రామాల్లో ప్రజలతో మమేకమై స్థానిక సమస్యలను తెలుసుకుంటూ, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేస్తున్నారు. ప్రభుత్వం కేటాయిస్తున్న నిధులను సద్వినియోగం చేస్తూ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్రతి గ్రామం సమగ్రంగా అభివృద్ధి చెందేలా ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నామని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలకుర్తి నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని ఆమె పేర్కొన్నారు.



# ప్రతి నీటి బొట్టును ఒడిసిపట్టేందుకు నడుం బిగించాలి.. సర్పంచ్ మల్లుగారి పద్మ

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జులై 27

దేశవ్యాప్తంగా నెలకొన్న ఎల్ నినో పరిస్థితుల దృష్ట్యా నీటి సంరక్షణ లో భాగంగా సోమవారం రోజున గంభీరావుపేట మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మల్లు గారి పద్మ తెలంగాణ జలసిరి పోస్టర్ ఆవిష్కరించారు అనంతరం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం మండల మహిళా సమైక్య భవనం ఆవరణలో నీటి నిలువచేసే ఇంకుడు గుంత కార్యక్రమాన్ని చేపట్టారు సర్పంచ్ మల్లు గారి పద్మ ప్రారంభించారు అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతి వర్షపు నీటిని వృథా కాకుండా భూమిలోకి ఇంకేలా చర్యలు తీసుకోవడం ద్వారా భూగర్భ జలాలను పెంపొందించవచ్చని పేర్కొన్నారు. రానున్న తరాలకు నీటి భద్రత కల్పించాలంటే ఇప్పటి నుంచే గ్రామంలోని ప్రతి కుటుంబం జల సంరక్షణ బాధ్యతను స్వీకరించాలని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జలసిరి కార్యక్రమాన్ని గ్రామ ప్రజలు భాగస్వాములు మహిళ సంఘాలు గ్రామాల్లో అవగాహన కల్పిస్తూ నీటి సంరక్షణ కార్యక్రమాల్లో



చురుకుగా పాల్గొనాలని సూచించారు ప్రతి ఇంటికి ఇంకుడు గుంత, ప్రతి పొలానికి పంట కుంట నిర్మించాలనే లక్ష్యంతో అందరూ కలిసి పనిచేయాలని ఆమె అన్నారు. ఈ నిర్మాణాల ద్వారా వర్షపు నీటిని నిల్వ చేసి భూగర్భ జలాల మట్టాన్ని పెంచడంతో పాటు భవిష్యత్తులో నీటి కొరతను అధిగమించవచ్చని తెలిపారు జల సంరక్షణ అనేది ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగా వినియోగిస్తూ, వర్షపు నీటి సంరక్షణకు తమ వంతు సహకారం అందించాలని కోరారు.ద"జల సంరక్షణే మన భవిష్యత్తుకు భరోసా. తెలంగాణ జలసిరిని ప్రజలందరం కలిసి విజయవంతం చేద్దాం. ప్రతి



వర్షపు నీటి బొట్టును ఒడిసిపట్టి సస్యశ్యామల తెలంగాణ నిర్మాణానికి మనమంతా భాగస్వాములు కావాలి" అని సర్పంచ్ మల్లు గారి పద్మ పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజేందర్ పంచాయతీ కార్యదర్శి వినీల్ రెడ్డి ఉప సర్పంచ్ లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి మాజీ జెడ్పిటిసి మల్లుగారి నర్సాగౌడ్ ఐకెపిసిసి లావణ్య వార్డు సభ్యులు రెడ్డిమల్ల రాజనర్సు దేవసాని కృష్ణ గ్యార దేవరాజ్ వీరబోయిన నరేష్ కరువారి శంకర్ ఎగదండి అర్జున్ చిలుక ప్రశాంత్ ఫీల్డ్ అసిస్టెంట్ ఎర్రోళ్ల శంకర్ నాయకులు గొల్ల నిశాంత్ మండల పరిషత్ తోపాటు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఉద్యమ కారుల హామీలు వెంటనే అమలు చేయాలి

-తెలంగాణ ఉద్యమకారుల ఫోరం హెచ్చరిక

జగిత్యాల, జూలై 27 (తెలంగాణ పత్రిక:

తెలంగాణ ఉద్యమకారుల జగిత్యాల జిల్లా ఉద్యమ కారుల ఫోరం జిల్లా కన్వీనర్ జవ్వాజి శంకర్ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా కేంద్రంలో కీలక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ శంకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కేకే కమిటీ ద్వారా ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను రెండు నెలల లోపు కాలయాపన చేయకుండ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాలయాపన చేస్తే సహించేది లేదని స్పష్టం చేశారు. కేకే కమిటీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నివేదికను సమర్పించాలని కేకే కమిటీకి సూచించడం జరిగింది.




స్వరాష్ట్రం కోసం వంటావార్పు రాస్తారోకో రైలు రోకో సాగరహారం మిలియన్ మార్చ్ లాంటి ఉద్యమాలతో పోరాడినం ఇచ్చిన మాట నిలబెట్టుకోకపోతే అదే స్థాయిలో మళ్లీ ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం అని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కళాకారుల విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి మల్యాల సతీష్ కుమార్ మాట్లాడుతూ ఉద్యమ కళాకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలని అర్హులైన నిరుపేద కళాకారులకు ఉద్యోగాలు కల్పించాలని లేని పక్షంలో ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా కళాకారులతో మరో ఉద్యమం తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో భారతపు లింగారెడ్డి దేవరాశెట్టి జనార్దన్ నాచుపల్లి రెడ్డి కొండ్రా ప్రేమ్ కుమార్ అరుముల్ల ఉమేందర్ మరాఠి గంగారెడ్డి పరకాల వేణుగోపాల్ జుట్టు శంకర్ వేముల రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదుపై అరగంటలోనే కలెక్టర్ స్పందన..
## చిన్న బోనాల గురుకులంలో ఆకస్మిక తనిఖీ

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 27, తెలంగాణ పత్రిక

ప్రజావాణిలో విద్యార్థుల తల్లిదండ్రులు చేసిన ఫిర్యాదుపై జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అరగంటలోనే స్పందించి, సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని చిన్న బోనాల సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. డైనింగ్ హాల్‌లో విద్యార్థులతో మాట్లాడి భోజనం నాణ్యత, మెనూ అమలు గురించి ఆరా తీశారు. బియ్యం, పప్పులు, కోడిగుడ్లు, నూనె తదితర ఆహార పదార్థాల నాణ్యత, గడువు తేదీలను పరిశీలించారు. అనంతరం వసతి గదులు, మరుగుదొడ్లు తనిఖీ చేసి విద్యార్థుల సమస్యలను తెలుసుకున్నారు.విద్యాలయంలో నీటి సరఫరా సమస్యను వెంటనే పరిష్కరించాలని సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషాకు ఆదేశాలు జారీ చేశారు. ఇటీవల వేములవాడ ఎంజేపీ బాలుర గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్‌ను నిర్లక్ష్యం కారణంగా



సస్పెండ్ చేసిన విషయాన్ని గుర్తుచేస్తూ, సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని చిన్న బోనాల గురుకుల ప్రిన్సిపాల్‌ను హెచ్చరించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని,



పాఠశాల పరిశుభ్రతను కాపాడాలని అధికారులను ఆదేశించిన కలెక్టర్, విద్యార్థులు చదువుపై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రభుత్వ వసతులను సద్వినియోగం చేసుకుని విద్యలో రాణించాలని సూచించారు.

# మాదకద్రవ్యాల నియంత్రణపై మరింత కఠిన చర్యలు తీసుకోవాలి



జిల్లా ఎస్పీ రోహిత్ రాజు భద్రాద్రి కొత్తగూడెం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ కార్యాలయంలో సోమవారం నాడు జిల్లా పోలీసు అధికారులతో ఎన్‌డీపీఎస్ చట్టం కింద నమోదైన దర్యాప్తులో ఉన్న కేసుల పురోగతి పై జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో ఎన్‌డీపీఎస్ చట్టం కింద నమోదైన దర్యాప్తులో ఉన్న కేసులను వేగవంతంగా పూర్తి చేసి, సాక్ష్యాధారాలను పకడ్బందీగా సేకరించి త్వరితగతిన ఛార్జ్‌షీట్లు దాఖలు చేయాలని అధికారులను ఆదేశించారు. కేసుల దర్యాప్తులో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఇవ్వకుండా విచారణ చేపట్టాలని సూచించారు. పరారీలో ఉన్న



నిందితులను గుర్తించి ప్రత్యేక బృందాల ద్వారా వెంటనే అరెస్టు చేయాలని, వారి కదలికలపై నిరంతర నిఘా ఉంచాలని ఆదేశించారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణాలో పాల్గొనే వ్యక్తుల ఆర్థిక లావాదేవీలు, అక్రమంగా సంపాదించిన ఆస్తులపై సమగ్ర ఆర్థిక దర్యాప్తు చేపట్టి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. మాదకద్రవ్యాల వినియోగదారులను గుర్తించి వారికి కౌన్సెలింగ్ అందించడంతో పాటు డీ-అడిక్షన్ కేంద్రాలకు పంపించే ప్రక్రియను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని తెలిపారు. ప్రతి పోలీస్ స్టేషన్, ప్రతి సబ్ డివిజన్ వారీగా డీ-అడిక్షన్ కార్యక్రమాల పురోగతిని నిరంతరం పర్యవేక్షించి లక్ష్యాలను సాధించాలని




అధికారులకు ఆదేశించారు. జిల్లాలో మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రతి పోలీస్ అధికారి బాధ్యతతో పనిచేయాలని, విద్యాసంస్థలు, గ్రామాలు, పట్టణాల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించి యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ, పాల్వంచ డీఎస్పీ సతీష్ కుమార్, మణుగూరు డీఎస్పీ రవీందర్ రెడ్డి, ఇల్లందు డీఎస్పీ వెంకన్న బాబు, డీసీఆర్‌బీ డీఎస్పీ మల్లయ్య స్వామి, భద్రాచలం డీఎస్పీ అరుణ్ కుమార్, జిల్లాలోని సీఐలు, స్టేషన్ హౌస్ ఆఫీసర్లు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఖాళీ ప్రదేశాల్లో చెత్త, మారని కొందరి తీరు



తెలంగాణ పత్రిక , దమ్మపేట, జూలై 27

బహిరంగ ప్రదేశాలలో చెత్త వేయకూడదని సర్పంచ్, కార్యదర్శి, పాలక వర్గ సభ్యులు మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది ప్రజలకు పలుమార్లు స్పష్టంగా చెప్పినప్పటికీ ఆదేశాలను కొందరు బేఖాతరు చేస్తూ రోడ్లపై, కాలువలలో, ఖాళీ స్థలాలలో బాధ్యతారాహిత్యంగా వేసే వ్యర్థాలు వలన దమ్మపేట మండల కేంద్రంలో ఎక్కడ చూసిన చెత్త దర్శనం ఇస్తుంది. చెత్తను పంచాయతీ ట్రాక్టర్ లోనే వేయాలి అని మైక్ ద్వారా ప్రచారం చేసినప్పటికీ, చెత్త వేసే ప్రదేశాలను శుభ్రం చేసి ఫ్లెక్సీలు కట్టించి చెత్త వేస్తే నిబంధనల ప్రకారం రూ. 500 జరిమానా అని తెలియజేసినప్పటికీ, చెత్త కోసం తడి, పొడి చెత్త బుట్టల పంపిణీ చేసినప్పటికీ కొందరు ముఖ్యంగా ఖాళీ ప్రదేశాల్లో చెత్త వేయడం వలన పరిసరాలు కలుషితమై, దోమలు, ఈగలు వృద్ధి చెందకుండా, చెత్త కుళ్ళి దుర్వాసన ప్రజల ఆరోగ్యం దెబ్బతినకుండా ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య సిబ్బంది ద్వారా చెత్తను ట్రాక్టర్ల ద్వారా డంపింగ్ యార్డ్ కు తరలిస్తూ బ్లీచింగ్ చల్లించే ఏర్పాట్లు చేయిస్తున్న సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు. సోమవారం మల్లారం రోడ్డులో ఖాళీ ప్రదేశంలో చెత్తను డంపింగ్ యార్డుకు తరలించే పనులను పర్యవేక్షించి చుట్టుపక్కల ప్రజలకు చెత్త వేయకుండా అవగాహన కల్పించారు.

## పీఎం- కుసుమ్ పథకంతో సోలార్ ఏర్పాటు

-గ్రిడ్ కు సోలార్ ప్రాజెక్ట్ ప్రారంభించిన అధికారులు



ముధోల్:27జూలై(తెలంగాణ పత్రిక)

రెండు మెగావాట్ల పీఎం-కుసుమ్ సోలార్ ప్రాజెక్ట్ నిర్మల్ జిల్లా ముధోల్ మండలంలోని పిప్రి శివారులో రైతు పొద్దుటూరు ప్రేమలతాదేవి కిష్టరెడ్డి వ్యవసాయ క్షేత్రంలో ఏర్పాటు కావటం తో గ్రిడ్ కు అనుసంధానంచేశారు. సోమవారం మధ్యాహ్నం ఎన్పీడీసీఎల్, రెడ్కో అధికారులు ఎస్ఈ జె.సుభాష్,డీడీఈ తిలక్, సమీప 33/11 కేవీ తరోడ సబ్ స్టేషన్ వద్ద గ్రిడ్కు విజయవంతంగా అనుసంధానం చేసి సాంకేతిక పరీక్షలు నిర్వహించారు. సందర్భంగా ఎస్ఈ జె సుభాష్ మాట్లాడుతూ రైతులు తమ పంటపొలాల్లో సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేయడానికి పీఎం-కుసుమ్ పథకం ద్వారా కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు అవకాశాలు కల్పిస్తున్నాయని, వాటిని అందిపుచ్చుకోవాలని సూచించారు. నిర్మల్ జిల్లాలో 15మెగావాట్లు 2,రెండు మెగావాట్ల వి త రోడా,బిద్రెల్లి,బుట్టాపూర్, గైడి పల్లి,సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు ఉన్నాయన్నారు. వారు ఉత్పత్తి చేసిన ప్రతీ యూనిట్ కు అమౌంట్ డిస్కం చెల్లిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పి.ఆదిత్య రెడ్డి, ఏడీఈలు సంపత్ కుమార్, ఏఈలు విష్ణు, శ్రీకాంత్, పి4 క్యూ సొల్యూషన్స్ ప్రతినిధి లు టి.మధుసూదన్ రావు, ప్రదీప్ కుమార్ రెడ్డి ,డిపి వర్మ,సునీల్,ఎల్ ఫ్లోక్స్ ప్రతినిధులు పి.విక్రం పాటిల్,పి.రవీంద్ర, సిబ్బంది రాము,సాయి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 162 దరఖాస్తులు.. అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 27, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి మొత్తం 162 దరఖాస్తులు అందాయి. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి, వాటిని సంబంధిత శాఖల అధికారులకు అందజేసి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. అదేవిధంగా సిరిసిల్ల ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో 7 దరఖాస్తులు, వేములవాడ ఆర్డీఓ కార్యాలయంలో 1 దరఖాస్తు అందగా, వాటిని సంబంధిత శాఖల అధికారులకు పంపించి త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, డీఆర్ఓ జయశ్రీ, జడ్పీ సీఈవో వెంకట మాధవరావు తదితర అధికారులు పాల్గొన్నారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశ

మునగాల – ప్రతినిధి, జూలై 27, తెలంగాణ పత్రిక

నేడు మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు మండల ఎంపిడిఓ రమేష్ దీన్ దయాళ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం నేడు ఉదయం 11 గంటలకు మండల ఎంపిడిఓ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు, ఈ కార్యక్రమంలో ఎల్ నినో ప్రభావం, విభిజి రామ్ జీ జలసిరి, వివిధ విషయాలపై సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు కావున మండలంలో అన్ని గ్రామాల సర్పంచ్ లు, వివిధ హోదాలో ఉన్న అధికారులు అందరూ సకాలంలో హాజరు కావాలని తెలిపారు.

## గ్రీవెన్స్ డేలో 17 ఫిర్యాదులు స్వీకరణ.. బాధితులకు సత్వర న్యాయం లక్ష్యం: జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 27, తెలంగాణ పత్రిక

బాధితుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించి సత్వర న్యాయం అందించడమే లక్ష్యంగా ప్రతి సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహిస్తున్న గ్రీవెన్స్ డే కార్యక్రమంలో ఈరోజు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారుల నుంచి 17 ఫిర్యాదులు స్వీకరించినట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు. ఫిర్యాదులను స్వీకరించిన అనంతరం సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి, చట్టపరంగా త్వరితగతిన సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని, పోలీస్ స్టేషన్లకు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి, అవసరమైతే క్షేత్రస్థాయిలో విచారణ చేసి చట్టప్రకారం న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు సూచించారు. గ్రీవెన్స్ డేలో వచ్చిన ప్రతి ఫిర్యాదును ఆన్‌లైన్‌లో నమోదు చేసి, పరిష్కార ప్రక్రియను నిరంతరం సమీక్షిస్తూ ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందిస్తున్నామని తెలిపారు. ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా వాటిని వీలైనంత త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని ఎస్పీ పేర్కొన్నారు.

## ఐఐటీ విద్యార్థికి కేటీఆర్ భరోసా.. ల్యాప్‌టాప్ బహుమతి, కళాశాల ఫీజు భరిస్తానని హామీ



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 27, తెలంగాణ పత్రిక

బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీ రామారావు (కేటీఆర్) మరోసారి తన ఔదార్యాన్ని చాటుకున్నారు. విద్యార్థులకు ప్రోత్సాహం అందించే గిఫ్ట్ ఎ స్మైల్ కార్యక్రమం ద్వారా సిరిసిల్లకు చెందిన ఐఐటీ విద్యార్థి గడ దాస్ అభినవ్కు ల్యాప్‌టాప్‌ను బహుమతిగా అందించారు. వారణాసి ఐఐటీలో సీటు సాధించిన అభినవ్ తన తల్లిదండ్రులు లక్ష్మీనారాయణ, శ్రీలతలతో కలిసి సోమవారం హైదరాబాద్‌లో కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేటీఆర్ అభినవ్‌ను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. అలాగే, కళాశాల ఫీజును కూడా తానే భరిస్తానని హామీ ఇస్తూ, ఉన్నత విద్యలో రాణించి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని, జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థి అభినవ్, ఆయన తల్లిదండ్రులు లక్ష్మీనారాయణ, శ్రీలతలు కేటీఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఆయన సహాయానికి ఎప్పటికీ రుణపడి ఉంటామని పేర్కొన్నారు.

# బీఎల్ఏలతో కాంగ్రెస్ పార్టీ నాయకుల సమావేశం

ముధోల్: 27జూలై(తెలంగాణ పత్రిక)

జిల్లా డిసిసి అధ్యక్షులు వె ద్మ బొజ్జు పటేల్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని ముధోల్ లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సాపేవార్ కిష్టయ్య ఆధ్వర్యంలో బూత్ లెవెల్ ఏజెంట్ల (బీఎల్ఏ)తో సమావేశాన్ని సోమవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామాల్లో జరుగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియ గురించి ఏజెంట్ల ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి బూత్ లో పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు అర్హులైన ప్రతి ఒక్కరినీ ఓటరు జాబితాలో నమోదు చేసేందుకు కృషి చేయాలని బీఎల్ఎలకు సూచించారు. పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి బూత్ స్థాయిలో సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఏజాజోద్దీన్,మాజీ



ఎంపీపీ అఫ్రోజ్ ఖాన్, మాజీ జెడ్పిటి సి సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా సెక్రెటరీ బషీర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా జనరల్ సెక్రెటరీ పోతన్న యాదవ్, సర్పంచ్ లు సర్వేశ్, సాయినాథ్, వంశీ,గౌతమ్, రాజేంద ర్, రెడ్డి మాజీ ఎంపిటిసిలు శ్రీనివా స్ గౌడ్, జై భీమ్, తోపాటు తదితరులు పాల్గొన్నారు

# బీఆర్ఎస్ రాజ్యసభ పక్ష నేతగా ఎన్నికైన వద్దిరాజు రవిచంద్రకు బీసీ సంఘం ఘన సన్మానం

కొత్తగూడెం, జూలై 27 (తెలంగాణ పత్రిక):

భారతీయ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) రాజ్యసభ పక్ష నాయకుడిగా ఎన్నికైన సందర్భంగా రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను వారి నివాసంలో బీఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ జిల్లా నాయకులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూపతి శ్రీనివాసరావు శాలువాతో ఘనంగా సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా భూపతి శ్రీనివాసరావు మాట్లాడుతూ, రాజ్యసభ పక్ష నాయకుడిగా వద్దిరాజు రవిచంద్ర ఎన్నిక కావడం తెలంగాణ ప్రజలకు, ముఖ్యంగా బీసీ వర్గాలకు గర్వకారణమని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలోనూ, సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ ఆయన ఎల్లప్పుడూ ముందుండి



సేవలందిస్తున్నారని కొనియాడారు. ఖమ్మం జిల్లాలో మున్నేరు వరదల సమయంలో బాధితులకు అండగా నిలిచి అవసరమైన సహాయ సహకారాలు అందించడంతో పాటు, వెలుగుమట్ల గ్రామంలో ఇళ్ల కూల్చివేతతో నిరాశ్రయులైన పేద కుటుంబాలకు ఆశ్రయం కల్పించి, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా తన సేవా దృక్పథాన్ని చాటుకున్నారని పేర్కొన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన రైల్వే అభివృద్ధి, కొత్త రైలు సర్వీసులు, ప్రయాణికుల సౌకర్యాల విస్తరణ వంటి అంశాలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, పలు సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్న ప్రజాప్రతినిధిగా వద్దిరాజు రవిచంద్ర ప్రత్యేక గుర్తింపు పొందారని తెలిపారు. ప్రజాసేవ పట్ల ఆయన అంకితభావం ఆదర్శప్రాయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ మున్నూరు కాపు సంక్షేమ సంఘం అధ్యక్షులు చిన్నంశెట్టి రంగారావు, గౌరవ అధ్యక్షులు డిష్ నాయుడు, పత్తిపాటి శ్రీను, బొమ్మిశెట్టి పుల్లారావు, నరహరి వెంకన్న, కట్ట భద్రయ్య, దొడ్డ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు బుకింగ్ చేసిన వెంటనే యూరియా పంపిణీ

-మిట్టపల్లి సొసైటీ సెక్రటరీ మురలీకృష్ణ

ఖమ్మం జిల్లా ప్రతినిధి: జూలై 28 తెలంగాణ పత్రిక

ఖమ్మం జిల్లా తల్లాడ మండల పరిధిలోని మిట్టపల్లి సొసైటీలో రైతులకు యూరియా సకాలంలో అందిస్తున్నామని సెక్రటరీ దేవరపల్లి మురలీకృష్ణ అన్నారు సోమవారం సొసైటీలో రైతులకు యూరియా బస్తాలు అందిస్తున్న సమయంలో మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన యాప్ ద్వారా రైతులు బుక్ చేసుకున్న వెంటనే యూరియా బస్తాలను సబ్సిడీపై



అందిస్తామని తెలిపారు. ఎకరానికి రెండు యూరియా బస్తాల చొప్పున సబ్సిడీపై ఇస్తున్నామని అన్నారు. ఇప్పటికే 2,20 మెట్రిక్ టన్నుల యూరియాని 5,2,75 బస్తాలుగా అందించామన్నారు. సొసైటీలో యూరియాని రైతులకు అందుబాటులో ఉంచుతున్నామని తెలిపారు. ఎరువుల విషయంలో రైతులెక్కడ ఇబ్బందులు పడకూడదని ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేరుస్తున్నామని చెప్పారు.

# ప్రజావాణిలో వచ్చిన ప్రతి వినతికి సకాలంలో పరిష్కారం చూపాలి

-ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు బాధ్యతతో వ్యవహరించాలి

-వినతులపై నిరంతర పర్యవేక్షణతో ఫలితాలు సాధించాలి.

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జూలై 27

సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల వినతులు, ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ అంకిత్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన తో కలసి స్వీకరించారు. భూ వివాదాలు, రెవెన్యూ అంశాలు, సంక్షేమ పథకాల అమలు, ఉపాధి, మౌలిక వసతులు, సామాజిక భద్రతతో పాటు ఇతర శాఖలకు సంబంధించిన సమస్యలను ప్రజలు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, ప్రజావాణి కార్యక్రమం ప్రజలకు ప్రభుత్వాన్ని చేరువ చేసే విశ్వసనీయ వేదిక అని అన్నారు . ప్రజల నుంచి అందిన ప్రతి వినతిని అత్యంత ప్రాధాన్యంతో పరిశీలించి, నిర్దేశిత గడువులో పరిష్కరించేలా సంబంధిత అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో జాప్యం, నిర్లక్ష్యానికి తావు లేకుండా ప్రతి అధికారి బాధ్యతగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. ప్రతి వినతిని క్షుణ్ణంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్, సమస్యల స్వభావాన్ని బట్టి సంబంధిత శాఖల అధికారులకు వెంటనే ఎండార్స్ చేసి, నిర్ణీత కాలవ్యవధిలో పరిష్కరించాలని ఆదేశించారు. తక్షణమే పరిష్కరించగల సమస్యలను ఆలస్యం చేయకుండా పూర్తి చేయాలని, మిగిలిన వినతులపై నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తూ బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని సూచించారు.



శాఖల మధ్య సమన్వయంతో పనిచేస్తే సమస్యల పరిష్కారం మరింత వేగవంతమవుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో స్వీకరించిన ప్రతి వినతిపై అధికారులు ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహిస్తూ ఫలితాలు కనిపించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సేవలు సకాలంలో అందేలా చిత్తశుద్ధితో పనిచేయాలని ఆదేశించారు. ప్రజలు తమ వినతులతో పాటు సంబంధిత ఆధార పత్రాలను సమర్పిస్తే సమస్యల పరిష్కారం మరింత వేగంగా జరిగే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రజావాణిలో స్వీకరించిన కొన్ని వినతులు జూలూరుపాడు మండలం పడమటి నరసాపురం గ్రామానికి చెందిన పారుపల్లి నాగలక్ష్మి తాను ఎంఎస్సీ వరకు విద్యాభ్యాసం పూర్తి చేసి ఉద్యోగం లభించక ఖాళీగా ఉన్నాను అని,కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగాలేదని, ఏదైనా ప్రభుత్వ కార్యాలయాల్లో అవుట్‌సోర్సింగ్ ప్రాతిపదికన ఉపాధి కల్పించాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. దీనిపై జిల్లా కలెక్టర్ తగు చర్యలు తీసుకోవాలని జిల్లా ఉపాధి కల్పనాధికారికి ఎండార్స్ చేశారు. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గౌతంపూర్‌కు చెందిన లక్ష్మి, 25 సంవత్సరాల క్రితం కొనుగోలు చేసిన ఇల్లు, స్థలం ఇప్పటికీ విక్రేత పేరుమీదే నమోదై ఉందని, సర్వే పూర్తయినప్పటికీ తన పేరుపై పట్టాదారు పాస్‌పుస్తకం జారీ కాలేదని, వినతిపత్రం సమర్పించారు. దీనిని పరిశీలించిన జిల్లా కలెక్టర్ తగు చర్యలు తీసుకోవాలని కొత్తగూడెం తహసీల్దార్‌కు ఎండార్స్ చేశారు. ఇల్లందు మండలం వేపలగడ్డ గ్రామ పంచాయతీ బొచ్చాయిగూడెంకు చెందిన బుగ్గ పద్మ, తన భర్త 2024లో మృతి చెందారని, ఆయన పేరిట ఉన్న 4 ఎకరాల 25 గుంటల ఆర్‌ఓఎఫ్‌ఆర్ భూమిని తన పేరుకు మార్చి రైతు భరోసా పథకం వర్తింపజేయాలని కోరారు. ఈ వినతిపై తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత సెక్షన్ సూపరింటెండెంట్‌కు జిల్లా కలెక్టర్ ఎండార్స్ చేశారు. అన్నపురెడ్డిపల్లి మండలం అన్నపురెడ్డిపల్లి గ్రామానికి చెందిన వడ్డేపల్లి రత్నకుమారి తాము నిరుపేదలమని, కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఎల్–3 జాబితాలో మంజూరైన ఇంటిని ఎల్–1కు మార్చి ఇంటి కేటాయింపు చేయాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. దీనిపై తగు చర్యలు తీసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారికి జిల్లా కలెక్టర్ ఎండార్స్ చేశారు. అశ్వరావుపేట మండలం మల్లాయిగూడెం గ్రామానికి చెందిన బేతి వెంకాయమ్మ ఆసుపాక రెవెన్యూ గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 191/6లో ఉన్న 4 ఎకరాల 20 గుంటల భూమికి సంబంధించిన అన్ని పత్రాలు ఉన్నప్పటికీ ఆన్‌లైన్‌లో నమోదు కాకపోవడంతో కొత్త పట్టాదారు పాస్‌పుస్తకం జారీ కావడం లేదని వినతిపత్రం సమర్పించారు. దీనిని పరిశీలించిన జిల్లా కలెక్టర్ సమస్యను త్వరితగతిన పరిష్కరించి కొత్త పట్టాదారు పాస్‌పుస్తకం మంజూరు చేయాలని అశ్వరావుపేట తహసీల్దార్‌కు ఎండార్స్ చేశారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# పెద్దాపూర్ పాఠశాలల్లో విద్యార్థులకు వైద్య పరీక్షలు

-- సీజనల్ వ్యాధులపై అవగాహన

ఆత్మకూరు, జూలై 27 (తెలంగాణ పత్రిక):

ఆత్మకూరు మండలంలోని పెద్దాపూర్ గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల (ఎంపీపీఎస్), జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జెడ్పీహెచ్ఎస్)లో విద్యార్థులకు సోమవారం ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను పంపిణీ చేశారు. వర్షాకాలంలో విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో మొత్తం 74 మంది విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది విద్యార్థులకు వర్షాకాలంలో ప్రబలే సీజనల్ వ్యాధులు, వాటి నివారణ చర్యలు, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, సురక్షితమైన తాగునీటి వినియోగం,





చేతులు శుభ్రంగా కడుక్కోవడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అనారోగ్య లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్దాపూర్ పీడీఎంఓ డాక్టర్ కె. పుష్పలీల, సీహెచ్‌వో జునేది, ఎల్‌టీపీ శశికళ, హెల్త్ అసిస్టెంట్లు పి. అనిల్ కుమార్, ఏ. సాంబయ్య, ఏఎన్ఎం కె. రాజమ్మ, ఆశా కార్యకర్తలు లావణ్య, సుమలత, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు ఇలాంటి వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగపడతాయని అధికారులు తెలిపారు.

# ఖాజాపూర్ ప్రభుత్వ పాఠశాలలో సరస్వతి విగ్రహ హంస వాహనం తలను ధ్వంసం చేసిన దుండగులు

-మెదక్ జిల్లా చిన్న శంకరంపేట (తెలంగాణ పత్రిక) జూలై 27

చిన్న శంకరంపేట మండలం ఖాజాపూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో గత కొన్ని సంవత్సరాల క్రితం మన్నె బాలస్వామి (ప్రస్తుతం సర్పంచ్) కీర్తిశేషులు మన్నె చంద్రశేఖర్ జ్ఞాపకార్థం సరస్వతీ దేవి విగ్రహం ఏర్పాటు చేశారు ఏర్పాటు చేసిన సరస్వతి దేవి వాహనమైన హంస తలను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేసిన ఘటన స్థానికంగా తీవ్ర ఆందోళనకు గురిచేసింది. ఖాజాపూర్ సర్పంచ్ మన్నే బాలస్వామి తెలిపిన వివరాల ప్రకారం, పాఠశాల ప్రాంగణంలో ఉన్న సరస్వతి అమ్మవారి విగ్రహానికి సంబంధించిన హంస వాహనం తలను గుర్తు తెలియని దుండగులు విరగ్గొట్టారు. సోమవారం ఉదయం ఈ విషయాన్ని గమనించిన గ్రామస్తులు, విద్యార్థులు ద్వారా తెలుసుకొని తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యానని తెలిపారు ఈ ఘటనపై సర్పంచ్ బాలస్వామి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, విద్యాలయంలో ఉన్న దేవతా విగ్రహాన్ని ధ్వంసం చేయడం అత్యంత ఖండనీయమని పేర్కొన్నారు. ఈ ఘటనకు పాల్పడిన వారు స్వచ్ఛందంగా ముందుకు



వచ్చి నిజాన్ని వెల్లడించాలని, లేదంటే ఈ ఘటన వెనుక ఉద్దేశపూర్వకంగా వ్యవహరించిన వ్యక్తులు ఉన్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయని తెలిపారు. పాఠశాల వంటి పవిత్రమైన విద్యాలయ ప్రాంగణంలో ఇటువంటి ఘటనలు చోటుచేసుకోవడం బాధాకరమని గ్రామ పెద్దలు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పాఠశాలల్లో భద్రతా చర్యలు మరింత బలోపేతం చేయాలని కోరారు. ఈ ఘటనపై సంబంధిత అధికారులు, పోలీసు శాఖ వెంటనే దర్యాప్తు చేపట్టి, బాధ్యులను గుర్తించి చట్టపరమైన చర్యలు



తీసుకోవాలని ఖాజాపూర్ పాలకవర్గ సభ్యులు దేవేందర్ గ్రామ ప్రజలు, విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు.

# వంతడుపులలో రైతులకు వ్యవసాయ శాఖ అవగాహన కార్యక్రమం

-ఎల్ నినో ప్రభావం, ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన

ఇల్లంతకుంట, జూలై 28 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట మండలం వంతడుపుల గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం వానకాలం సాగు, ఎల్ నినో ప్రభావంపై రైతులకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వ్యవసాయ అధికారులు మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావంతో భూగర్భ జలాలు తగ్గుముఖం పడుతున్నాయని తెలిపారు. బోర్లలో, బావుల్లో నీటి మట్టాలు తగ్గుతున్నాయని, చెరువులు పూర్తిస్థాయిలో నిండే పరిస్థితి లేదని వివరించారు. చివరిదశలో వర్షాలు వచ్చినా చెరువులు పూర్తిగా నిండే అవకాశం తక్కువగా ఉందని పేర్కొన్నారు.రైతులు తమ మొత్తం విస్తీర్ణంలో వరి సాగు చేయకుండా, కొంత భాగంలో ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని సూచించారు. తక్కువ నీటితో సాగు అయ్యే జొన్న, పెసర, మినుము, కంది, పొద్దుతిరుగుడు,




ఆముదంలి వంటి పంటలను సాగు చేయాలని సలహా ఇచ్చారు. రాబోయే రోజుల్లో బోర్లు, చెరువుల ద్వారా నీటి లభ్యత మరింత తగ్గే అవకాశం ఉందని, నీటిని ఆదా చేస్తూ ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసి నష్టాలను తగ్గించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ప్రవీణ్ ఎంపీడీవో శశికళ, వ్యవసాయ విస్తరణ అధికారి అర్చన, గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి తో పాటు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# గిరిజన రైతులకు న్యాయ హక్కులపై అవగాహన

-నాల్సా సంవాద్ కార్యక్రమంలో భాగంగా లోతువాగులో సదస్సు.

-సంక్షేమ పథకాలు, భూ హక్కులు, ఉచిత న్యాయ సహాయంపై అవగాహన కల్పించిన పీఎల్‌వీ ముత్తవరపు జానకిరామ్.

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జూలై 27

జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ ఆదేశాల మేరకు నాల్సా సంవాద్ కార్యక్రమంలో భాగంగా లక్ష్మీదేవిపల్లి మండలం లోతువాగుగ్రామపంచాయతీ పరిధిలోని పడిగ గుంపు రైతులకు జిల్లా పారా లీగల్ వాలంటీర్ (పీఎల్‌వీ) ముత్తవరపు జానకిరామ్ ఆధ్వర్యంలో సోమవారం న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనులు తమకు చట్టాలు కల్పించిన హక్కులు, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. వెనుకబడిన వర్గాలకు జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ద్వారా ఉచిత న్యాయ సహాయం అందుబాటులో ఉంటుందని తెలిపారు.గిరిజన రైతులకు భూ హక్కులు, ఆర్ఓఎఫ్ఆర్ ( ఆర్ ఓ ఎఫ్ ఆర్ ), ఏజెన్సీ ప్రాంతాల్లో అమలులో ఉన్న 1/70 చట్టం, అటవీ హక్కుల చట్టం, పోడు భూముల



సమస్యలు, ఉపాధి హామీ పథకం, రైతు బీమా, పంట నష్టం బీమా రైతు భరోసా, రైతు బంధు, కనీస వేతనాల చట్టం, ఉచిత విద్యుత్ సదుపాయం, ప్రభుత్వం గుర్తించిన విత్తనాల వినియోగంపై సమగ్ర అవగాహన కల్పించారు. న్యాయం ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండాలి. సమాజంలోని వెనుకబడిన వర్గాల హక్కులను పరిరక్షించడమే నాల్సా సంవాద్ కార్యక్రమం ప్రధాన లక్ష్యం” అని పేర్కొంటూ ప్రజల్లో న్యాయ వ్యవస్థపై విశ్వాసం పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రైతులు పడిగ రామారావు, పడిగ శంకరమ్మ, తాటి శ్యామల, కుంజ రాధ, మెట్ల సంధ్యారాణి, మెట్ల ఆదిలక్ష్మి, మెట్ల మాణిక్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఇది కాలం తెచ్చిన కరువు కాదు సిఎం రేవంత్ రెడ్డి తెచ్చిన కరువు

-దావ వసంత ఆరోపణ



జగిత్యాల, జూలై 27 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల జిల్లాలోని రైతులు యూరియా డిఎపి ఇతర ఎరువులు అధిక ధరలకు బ్లాక్ మార్కెట్లో అమ్ముతున్న సందర్భంగా ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ కు బీఆర్ఎస్ నాయకులు రైతులతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంతసురేష్ మాట్లాడుతూ ఈ ఏడాది వర్షాలు ఆలస్యంగా పడటం వర్షపాతం అస్థిరంగా ఉండటం వల్ల రైతులు ఇప్పటికే తీవ్ర ఆందోళనలో ఉన్నారని ఎప్పుడు వర్షం పడుతుందో పంట ఎలా ఉంటుందో తెలియని పరిస్థితిలో రైతులు ఉన్నారని ఆవేదన వ్యక్తం చేస్తూ ఇది కాలం తెచ్చిన కరువు కాదని సిఎం రేవంత్ తెచ్చిన కరువు అని వసంత ఆరోపించారు. రైతులకు ప్రభుత్వం అండగా నిలవాల్సింది పోయి యూరియా డీఏపీ ఎరువులు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు అందకుండ బ్లాక్ మార్కెట్లో అధిక ధరలకు విక్రయించడం అత్యంత దుర్మార్గం అని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎరువుల దుకాణాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు విక్రయిస్తున్న డీలర్ల లైసెన్సులను రద్దు చేయాలి డిమాండ్ చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎరువుల ధరల నియంత్రణలో విఫలమైందని సబ్సిడీ విధానం రైతుకు ఉపశమనం కలిగించేల కాకుండ మార్కెట్లో ధరల భారం రైతు పైనే పడే పరిస్థితి తీసుకొచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పత్తిరెడ్డి మహిపాల్ రెడ్డి అయిల్నేని ఆనంద్ రావు తుమ్మ గంగాధర్ తేలు రాజు జక్కుల తిరుపతి బక్కశెట్టి అంజన్న ఆదిరెడ్డి రామకిషన్ ధర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# గుండె చికిత్సకు రూ.3.50 లక్షల ఎల్‌వోసీ అందజేత

-ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు బాధిత కుటుంబం కృతజ్ఞతల్ను




సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 27, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం కిష్టంపేట గ్రామానికి చెందిన వాసల లక్ష్మి గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతుండగా, వైద్య చికిత్సకు అవసరమైన ఆర్థిక స్తోమత లేకపోవడంతో ఆమె కుమారుడు వాసల గణేష్ గ్రామ సర్పంచ్ మొకానపెల్లి దేవరాజును సంప్రదించి సహాయం కోరారు.ఈ విషయాన్ని సర్పంచ్ దేవరాజు ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లగా, బాధితురాలి పరిస్థితిని తెలుసుకున్న ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి చికిత్స కోసం రూ.3.50 లక్షల విలువైన ఎల్‌వోసీ (లెటర్ ఆఫ్ క్రెడిట్) మంజూరు చేయించారు.మంజూరైన ఎల్‌వోసీ పత్రాన్ని సోమవారం హైదరాబాద్‌లోని తన కార్యాలయంలో బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే అందజేశారు.ఈ సందర్భంగా ఆపత్కాలంలో ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కిష్టంపేట సర్పంచ్ మొకానపెల్లి దేవరాజులకు బాధిత కుటుంబ సభ్యులు వాసల నర్సయ్య, వాసల వేణు, వాసల గణేష్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# శ్రీ వాణి స్కూల్లో ఘనంగా మెహందీ వేడుకలు

ఇల్లంతకుంట జూలై 27 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట మండలంలోని శ్రీ వాణి స్కూల్‌లో సోమవారం మెహందీ ఫెస్ట్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొని అందమైన



మెహందీ డిజైన్లతో ఆకట్టుకున్నారు.ఈ కార్యక్రమానికి స్కూల్ డైరెక్టర్ గణగోని శ్రీకాంత్, ప్రిన్సిపాల్ కొయ్యడ సత్యనారాయణ హాజరై పాల్గొన్న వారిని అభినందించారు. విద్యార్థుల్లో సృజనాత్మకతను, కళాత్మక నైపుణ్యాలను ప్రోత్సహించే ఉద్దేశంతో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శిల్ప, సుష్మ, మౌనిక, రేష్మ, స్వర్ణ, స్వప్న, రవళి, రేణుక, బాబు, శ్రీనివాస్, కరుణ, శ్రీలత, కవిత, ప్రతిభ, ఆకాంక్ష, పాల్గొన్నారు,

## చెత్తను నాలుగు రకాలుగా వేరు చేసి ఇవ్వాలి

-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 27, తెలంగాణ పత్రిక

చెత్తను నాలుగు రకాలుగా వేరు చేసి ఇవ్వాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు. స్వచ్ఛభారత్ మిషన్ గ్రామీణ్ లో భాగంగా సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ రూల్స్ 2026 భాగంగా చెత్తను నాలుగు రకాలుగా వేరు చేసే విధానాలకు సంబంధించి నాలుగు రకాల చెత్త డబ్బాలను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం వద్ద సోమవారం ఏర్పాటు చేయగా, జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఆకుపచ్చ డబ్బా తడి చెత్త కోసం.. నీలం కలర్ డబ్బా పొడి చెత్త కోసం.. ఎరుపు డబ్బా శానిటరీ చెత్త కోసం. నలుపు రంగు డబ్బా హానికరమైన ప్రత్యేకమైన చెత్త కొరకు ఉపయోగించాల్సిందిగా తెలియజేసేందుకు ఏర్పాటు చేశారు. చెత్తను వేరు చేయడంపై ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రతి ఒక్కరూ ఇంటి వద్దే చెత్తను విభజించి గ్రామపంచాయతీ వాహనాలకు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు.సుప్రీంకోర్టు ఆర్డర్స్ ప్రకారం సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ రూల్స్ 2026 ను అందరూ పాటించి చెత్తను సరైన విధానంలో నిర్వహణ చేసి గ్రామాలను పరిశుభ్ర గ్రామాలుగా తీర్చిదిద్దుకోవాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

## ఓటు హక్కుని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిది

-డాక్టర్ కాపా సర్ పై అవగాహన కల్పిస్తున్న కాంగ్రెస్ నేతలు




ఖమ్మం జిల్లా ప్రతినిధి: జులై 28 తెలంగాణ పత్రిక

ఓటు హక్కును కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, ప్రతి ఓటరు సర్ సర్వేలో పాల్గొని ఓటు పోకుండా చూసుకోవాలని డాక్టర్స్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ కాపా మురళీకృష్ణ అన్నారు. సోమవారం ఆయన వైరా రింగ్ రోడ్ చౌరస్తాలో సర్ అవగాహనపై సదస్సు క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఓటర్లకు ఉన్న అనుమానాలను నివృత్తి చేశారు. సర్ అప్లికేషన్ ఫామ్ ని ఎలా పూర్తి చేయాలి అనే అంశాన్ని ఓటర్లకు వివరించారు. ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో విలువైందని ప్రతి పౌరుడు తమ ఓటు హక్కుని వినియోగించుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. ఓటుతోనే రాజ్యాంగ విలువలను, కాపాడగలమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ తాజా, మాజీ అధ్యక్షులు వాసంశెట్టి సీతారాములు, ఏదునూరి సీతారాములు, ఒకటో వార్డు కౌన్సిలర్ మోర్ శ్రీకాంత్, అన్వర్ స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## రైతులు ప్రత్యమ్మయ పంటలు సాగు చేసుకోవాలి

– తల్లాడ సర్పంచ్


ఖమ్మం జిల్లా ప్రతినిధి: జులై 28 తెలంగాణ పత్రిక



ఈ ఏడాది లెనినో కారణంగా వర్షాభావం ఉంటుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారని, మండల పరిధిలోని రైతులు వరికి బదులు ప్రత్యమ్మయంగా, మెట్ట పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని తల్లాడ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు (చిన్నబ్బాయి) తెలిపారు. ఈ ఏడాది వర్ష భావం ఉండటంతో వరి పంటలు వేయొద్దని, ప్రభుత్వం సూచించిన విధంగా సత్యమయ్య పంటలు సాగు చేయాలని సూచించారు. రాబోవు కాలంలో తీవ్రమైన నీటి ఎద్దడి ఉంటుందని ప్రభుత్వం తెలియజేస్తున్న సంగతి ఆయన రైతులకు వివరించారు. తాగునీటి అవసరాల కోసం నీటిని పొదుపు చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించిన విధంగా ఆయిల్ ఫామ్ పంటలను సాగు చేయాలని రైతులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎ వో సాజుద్దీన్, ఎంపీ ఓ, ఈవో, ఏపిఎం, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు రైతులు పాల్గొన్నారు.

# గర్భంలో శిశువు లింగ నిర్ధారణకు పాల్పడితే కఠిన చర్యలు

-సహజ ప్రసవాలను ప్రోత్సహించి, అనవసర సిజేరియన్ శస్త్రచికిత్సలను తగ్గించాలి
-పీసీపీఎన్డీటీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి.
-ప్రతి స్కానింగ్‌కు సంబంధించిన ఎఫ్-ఫారాన్ని తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలి
-పీసీపీఎన్డీటీ జిల్లా సలహా కమిటీ సమావేశంలో అధికారులకు దిశానిర్దేశం చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



పెద్దపల్లి,ప్రతినిధి జూలై-27 ( తెలంగాణ పత్రిక )

గర్భంలోని శిశువు లింగాన్ని స్కానింగ్ ద్వారా వెల్లడించడం చట్టవిరుద్ధమని, అలాంటి చర్యలకు పాల్పడిన వారిపై పీసీపీఎన్డీటీ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షహెచ్చరించారు.సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రీ-కన్సెప్షన్ అండ్ ప్రీ-నేటల్ డయాగ్నస్టిక్ టెక్నిక్స్ (రాజూచీఋ) జిల్లా సలహా కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొని సంబంధిత వైద్యాధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, జిల్లాలో పీసీపీఎన్డీటీ చట్టాన్ని కచ్చితంగా అమలు చేయాలని, గర్భంలోని శిశువు లింగాన్ని వెల్లడించే వారిపై ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. స్కానింగ్ కేంద్రాలపై నిరంతర పర్యవేక్షణ చేపట్టి చట్ట ఉల్లంఘనలకు అవకాశం లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.జిల్లాలో సహజ ప్రసవాలను మరింతగా ప్రోత్సహించాలని, అనవసర సిజేరియన్ శస్త్రచికిత్సలను తగ్గించే దిశగా వైద్యశాఖ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. గర్భిణులు, వారి కుటుంబ సభ్యులకు సహజ ప్రసవాల వల్ల కలిగే ప్రయోజనాలపై విస్తృత అవగాహన కల్పించాలని తెలిపారు.పీసీపీఎన్డీటీ చట్టం అమలులో భాగంగా ప్రతి స్కానింగ్‌కు సంబంధించిన ఎఫ్-ఫారం ను తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. స్కానింగ్ కేంద్రాల కొత్త నమోదులు, లైసెన్స్ పునరుద్ధరణలు నిబంధనల ప్రకారం పూర్తిగా ఆన్‌లైన్‌లోనే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.స్కానింగ్ కేంద్రాల నిర్వహణలో అన్ని నిబంధనలు పాటించేలా క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలని, గర్భిణుల సంక్షేమం, తల్లి-శిశు ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య అధికారి డా. పవిత్ర,ప్రోగ్రాం అధికారి లక్ష్మీ భవాని, డిప్యూటీ డీఎంహెచ్‌వో డా. శ్రీరాములు, సంబంధిత ఎస్ఐ, లయన్స్ క్లబ్ అధ్యక్షులు, వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 1 నుంచి మారనున్న కొత్త నిబంధనలు ఇవే.. మీ జేబుపై ప్రత్యక్ష ప్రభావం.!

ఇప్పుడు జూలై నెల ముగియబోతోంది. ఆగస్ట్ నెల రాబోతోంది. వచ్చే నెలలో పలు అంశాలలో కీలక మార్పులు చోటు చేసుకోనున్నాయి. ముఖ్యంగా ఎల్‌పీజీ గ్యాస్, బ్యాంకింగ్, భారత రైల్వేలలో కీలక మార్పులు చోటు చేసుకోనున్నాయి. అయితే ఆగస్ట్ నెలలో ఎలాంటి నిబంధనలు అమల్లోకి రానున్నాయో ముందస్తుగా తెలుసుకోవడం చాలా ముఖ్యం..ఆగస్టు నెల ప్రారంభం కాబోతోంది. దీనితో పాటు అనేక ప్రధాన మార్పులు (ఆగస్టు 1, 2026 నాటి కొత్త నిబంధనలు) కూడా జరగబోతున్నాయి. కొత్త కేవైసీ (KYC) విధానాన్ని అమలు చేయబోతున్నారు. పశ్చిమ మధ్య రైల్వే కూడా తత్కాల్ టిక్కెట్లకు సంబంధించిన నిబంధనలలో సవరణలను ప్రకటించింది. ఓపెన్ మార్కెట్ షేర్ బైబ్యాక్‌ల కోసం సెబీ (SEBI) కూడా కొత్త నిబంధనలను అమలు చేయనుంది. ఈ మార్పులు సాధారణ ప్రజలపై నేరుగా ప్రభావం చూపుతాయి. అందువల్ల వాటి గురించి ముందుగానే తెలుసుకోవడం ముఖ్యం.ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు ప్రతినెలా ఎల్పీజీ సిలిండర్ ధరలను సవరిస్తాయి. ఆగస్టు 1వ తేదీన కూడా సిలిండర్ ధరలలో హెచ్చుతగ్గులు ఉండవచ్చు. జూలై 1వ తేదీన, 19 కేజీల వాణిజ్య ఎల్పీజీ సిలిండర్ ధరను రూ.183.50 తగ్గించారు. 5 కేజీల సిలిండర్ ధరను రూ.13 తగ్గించారు KYCకి సంబంధించిన కొత్త నిబంధనలు:

రాయిటర్స్ వార్తా సంస్థ ప్రకారం, బ్యాంకులు, బీమా కంపెనీలు సంయుక్తంగా ఆగస్టు 1వ తేదీన 'సెంట్రల్ కేవైసీ 2.0' అనే సమగ్ర వినియోగదారుల గుర్తింపు వ్యవస్థను ప్రారంభిస్తున్నాయి. ఈ కొత్త వ్యవస్థ అమలు బ్యాంకింగ్, పెట్టుబడి ప్రక్రియలను కూడా మార్చివేస్తుంది. వినియోగదారులు ఇకపై ప్రతి ఆర్థిక సంస్థకు వేర్వేరు గుర్తింపు కార్డులను సమర్పించాల్సిన అవసరం ఉండదు. ఆస్తి నిర్వహణ కంపెనీలు, మ్యూచువల్ ఫండ్‌లు కూడా ఈ నెట్‌వర్క్‌లో చేరవచ్చు. వినియోగదారుడు కొత్త ఖాతాను తెరిచినప్పుడు లేదా సమాచారాన్ని నవీకరించినప్పుడు, సంస్థ వినియోగదారుడి సమ్మతితో కేంద్ర రిజిస్ట్రీ నుండి ధృవీకరించిన సమాచారాన్ని పొందవచ్చు. ఈ సమాచారం వినియోగదారుడి మొబైల్ నంబర్‌కు అందుతుంది. ఆమోదం పొందిన తర్వాత ప్రక్రియ పూర్తవుతుంది.

రైల్వే టిక్కెట్ బుకింగ్‌కు సంబంధించిన నియమాలు:

పశ్చిమ మధ్య రైల్వే తత్కాల్ టికెట్ బుకింగ్ ప్రక్రియలో మార్పులను ప్రకటించింది. ఆగస్టు 1 నుంచి కొత్త టోకెన్ నిబంధన అమలులోకి రానుంది. ఈ కొత్త నిబంధన అమలుతో ప్రయాణికులు రైల్వే రిజర్వేషన్ కౌంటర్‌కు రెండుసార్లు వెళ్లాల్సిన అవసరం ఉండదు. ఏసీ 1 క్లాస్ టోకెన్లను ఉదయం 8:30 నుంచి 9:00 గంటల మధ్య బుకింగ్ ఉంటుంది. కాగా, నాన్-ఏసీ క్లాస్ టోకెన్లను ఉదయం 9:00 నుంచి 9:30 గంటల మధ్య పంపిణీ చేస్తారు. ప్రస్తుతం, ఎఫ్‌సీ క్లాస్‌లో తత్కాల్ టికెట్లు బుక్ చేసుకునే ప్రయాణికులకు ఉదయం 9:00 నుంచి 9:25 గంటల మధ్య టోకెన్లు ఇస్తున్నారు. కాగా, నాన్-ఏసీ క్లాస్ టికెట్లు బుక్ చేసుకునే ప్రయాణికులకు ఉదయం 9:30 నుంచి 9:55 గంటల మధ్య టోకెన్లు ఇస్తున్నారుబ్యాంకింగ్ కొత్త నిబంధనలు:

కోటక్ మహీంద్రా బ్యాంక్ ఆగస్టు 1వ తేదీ నుండి డెబిట్ కార్డుల కోసం కొత్త నిబంధనలను అమలు చేస్తోంది. డైనమిక్ కరెన్సీ కన్వర్షన్ (DCC) ఫీజులను పెంచారు. ఋజజ ఫీజు లావాదేవీ మొత్తంపై 3.5%, +ూగా ఉంటుంది. ప్రస్తుతం ఈ ఫీజు 1%, జీఎస్టీగా ఉంది. ఈ ఫీజు అంతర్జాతీయ వ్యాపారులతో చేసే లావాదేవీలకు కూడా వర్తిస్తుంది. పంజాబ్ నేషనల్ బ్యాంక్ (ూచీదీ) ఐమీ, చీూజఎ సేవల రుసుములను సవరించింది. ఈ కొత్త నిబంధనలు ఆగస్టు 1 నుండి అమల్లోకి వస్తాయి. వీటిలో చీూజఎ, ఖూ×, డైరెక్ట్ డెబిట్ మాండేట్ బిజినెస్ సర్వీసెస్ ఉన్నాయి. యూపీఐ మాండేట్ రిజిస్ట్రేషన్ కోసం పీఎన్‌బీ కస్టమర్లు ఒక్కో మాండేట్‌కు రూ.125 చెల్లించాల్సి ఉంటుంది. ఆర్థిక కారణాల వల్ల లావాదేవీల వాపసు ఛార్జీలను ఒక్కో లావాదేవీకి రూ.250కి పెంచినట్లు బ్యాంక్ తన అధికారిక వెబ్‌సైట్‌లో ప్రకటించింది.

సెబీ ఈ నిబంధనలను మార్చింది:

సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (SEBI) ఒక నోటిఫికేషన్ జారీ చేస్తూ, ఓపెన్ మార్కెట్‌లో షేర్ల బైబ్యాక్‌లను నియంత్రించే నిబంధనలను సవరించింది. ఆగస్టు 1వ తేదీ నుండి అమల్లోకి వచ్చే ఈ కొత్త నిబంధనలు, ఓపెన్ మార్కెట్‌లో ఒకరి సొంత షేర్లను తిరిగి కొనుగోలు చేయడానికి అనుమతిస్తాయి. బైబ్యాక్ కాలపరిమితిని గరిష్టంగా 66 పనిదినాలుగా నిర్ణయించారు. బైబ్యాక్ విండో లేకుండా సాధారణ ట్రేడింగ్ ద్వారా కూడా తిరిగి కొనుగోళ్లకు అనుమతి ఉంటుంది. "స్టాక్ ఎక్స్ఛేంజ్ ద్వారా ఓపెన్ మార్కెట్‌లో షేర్ల తిరిగి కొనుగోళ్లు, కంపెనీ చెల్లించిన మూలధనం, ఉచిత నిల్వలలో 15% కంటే తక్కువగా ఉండాలి. దీనిని కంపెనీ స్టాండలోన్, కన్సాలిడేటెడ్ ఆర్థిక నివేదికల ఆధారంగా లెక్కిస్తారు. బైబ్యాక్ ఆఫర్, బహిరంగ ప్రకటన వెలువడిన తేదీ నుండి నాలుగు పనిదినాలలోపు ప్రారంభమై, ప్రారంభమైన తేదీ నుండి 66 పనిదినాలలోపు ముగుస్తుందని ూజుదీ× స్పష్టం చేసింది.డ్రైవింగ్ లైసెన్స్, ఉచిత బస్సు ప్రయాణానికి సంబంధించిన నిబంధనలలో మార్పులు: మహారాష్ట్ర రాష్ట్ర రవాణా శాఖ డ్రైవింగ్ లైసెన్సులకు సంబంధించిన నిబంధనలలో మార్పులు చేసింది. ఇవి ఆగస్టు 1, 2026 నుంచి అమల్లోకి వస్తాయి. వచ్చే నెల నుంచి డ్రైవింగ్ లైసెన్స్ పొందడానికి రాష్ట్ర నివాస ధృవీకరణ పత్రం తప్పనిసరి అవుతుంది. ఢిల్లీ ప్రభుత్వం ఉచిత బస్సు ప్రయాణానికి సంబంధించిన నిబంధనలలో మార్పులు చేస్తోంది. ఆగస్టు 1వ తేదీ నుంచి ఢిల్లీలో ఉచిత బస్సు ప్రయాణానికి పింక్ సహేలి స్మార్ట్ కార్డ్ తప్పనిసరి అవుతుంది. అయితే, జూలై 31వ తేదీ వరకు పాత పేపర్ టికెట్ విధానం అమలులో ఉంటుంది.

## సిరిసిల్ల తారకరామునికి పద్మశాలి సంఘం ఘన సన్మానం..



తెలంగాణ పత్రిక సిరిసిల్ల: **రాజన్న** సిరిసిల్ల పద్మశాలి సంఘం నాయకులు హైదరాబాద్‌లోని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారకరామారావును ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేటీఆర్‌కు భక్త మార్కండేయ స్వామి చిత్రపటాన్ని బహూకరించి, ఘనంగా సన్మానించి శాలువా కప్పారు. అనంతరం సిరిసిల్ల పద్మశాలి సంఘం ఎదుర్కొంటున్న వివిధ సమస్యలతో పాటు, ఇతర స్థానిక అంశాలను కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లారు. నేతలు వివరించిన సమస్యలపై కేటీఆర్ అత్యంత సానుకూలంగా స్పందించారు. పద్మశాలి సంఘానికి తమ తరపునుంచి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని, నేతన్నలకు ఎప్పుడూ అండగా ఉంటామని ఈ సందర్భంగా ఆయన భరోసానిచ్చారు. తమ విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించి, వెంటనే స్పందించి హామీనిచ్చిన కేటీఆర్‌కు పద్మశాలి సంఘం నేతలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, సిరిసిల్ల పద్మశాలి సంఘం అధ్యక్షుడు దూడం శంకర్ మండల సత్యం కోడం శ్రీనివాస్ గంట్యాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు..

## సిరిసిల్ల జిల్లా మీడియా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిగా చొక్కాల రాము నియామకం

తెలంగాణ పత్రిక సిరిసిల్ల



సిరిసిల్ల జిల్లా మీడియా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిగా చొక్కాల రాము నియమితులయ్యా రు. ఈ సందర్భంగా చొక్కాల రాము మాట్లా డుతూ, తన నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ గారికి, కేకే మహేందర్ రెడ్డి గారికి మరియు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. పార్టీ బలోపేతా నికి, మీడియా విభాగం ద్వారా పార్టీ కార్యక్ర మాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి శాయశక్తులా కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143